నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 26, జూన్ 2023 16 పేజీలు




# దేశానికి గుర్తింపు తెచ్చింది కాంగ్రెస్



16లో...

# ప్రభుత్వ పాఠశాలల్లో పఠనోత్సవం

నడిగూడెం, పభాతవార్త

విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు కొరవడినట్లు గుర్తించారు. 2019లో వ్యాపించిన కరోనా కారణంగా రెండు విద్యా సంవత్సరాల పాటు విద్యార్థులు ఆన్‌లైన్ తరగతులకే పరిమితమయ్యారు. దీంతో చదవడం, రాయడంలో వెనుకబడినట్లు గుర్తించి సామర్థ్యాల పెంపుకు విద్యాశాఖ ఎన్నో చర్యలు చేపట్టింది. పాఠశాల విద్యకు ముఖ్యంగా ప్రాథమిక స్థాయిలో చోటుచేసుకున్న అభ్యసన సంక్షోభాన్ని అధిగమించి విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపుకు తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు జరిపించి విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంపు లక్ష్యంగా ఈ కార్యక్రమం గత విద్యా సంవత్సరమంతా కొనసాగింది. తరగతి గదుల్లో ఉపాధ్యాయులు భోదించే పాఠాలు వినడం, నేర్చుకోవడం వరకే పరిమితం కాకుండా రాయడం, చదవడంలో విద్యార్థులు కనీస సామర్థ్యాలు

2లో..

- నేటి నుండి జూలై 31 వరకు నిర్వహణ
- విద్యార్థులు ధారాళంగా చదవాలనే లక్ష్యం
- 1 నుండి 10వ తరగతి వరకు అమలు
- పుస్తక పఠనానికి ప్రత్యేక పీరియడ్ కేటాయింపు



# రాష్ట్రంలో అధికారం హస్తగతం చేసుకుంటాం



- 100 సీట్లలో గెలుపు ఖాయం
- రైతులను నిలువునా ముంచిన ధరణి
- విలేకరుల సమావేశంలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క

ప్రభాతవార్త, సూర్యాపేట : అమలుకు నోచని హామీలు... ఏ పథకాన్ని ప్రవేశపెట్టినా పూర్తి స్థాయిలో ముందుకు సాగని వైనం... ప్రజలను మభ్యపెడుతూ కాలం వెల్లదీస్తున్నారు. మోసపు మాటలు, అధికార దుర్వినియోగంతో పరిపాలన కొనసాగిస్తున్నారు. ప్రజల విశ్వాసం కోల్పోయారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్దంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్ష నాయకుడు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సూర్యాపేటకు చేరుకున్న సందర్భంగా ఆదివారం ఆయన ఏర్పాటు

2లో...

# రెవెన్యూ బదిలీలకు కసరత్తు

- ముందుగా ఆర్‌డిఓలకు స్థాన చలనం
- అక్టోబర్‌లో తహసీల్దార్లకు
- జోన్‌లా? జిల్లాల ప్రాతిపదికన అన్న దానిపై రెవెన్యూ వర్గాల్లో ఉత్కంఠ
- జిల్లాల ప్రాతిపదికన చేపట్టాలని ఎన్నికల కమిషన్‌కు వినతులు

శాలిగౌరారం, ప్రభాతవార్త : ఎన్నికల నేపథ్యంలో అధికారుల బదిలీలకు రంగం సిద్ధమైంది. డిసెంబర్ చివర జనవరి మొదటి వారంలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉండనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రాథమిక షెడ్యూల్ విడుదల చేసింది. ఈ క్రమంలో ఎన్నికల ప్రక్రియలో ముఖ్యమైన రెవెన్యూ శాఖ అధికారుల బదిలీలకు శ్రీకారం చుట్టింది. కలెక్టర్ల నుంచి తహసీల్దార్ల వరకు బదిలీలు ఉండనున్నాయి. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం తహసీల్దార్ల బదిలీలు పెద్ద ఎత్తున చేపట్టనున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సుమారు 85కు పైగా తహసీల్దార్ కేడర్ అధికారులు ఉన్నారు. ముందుగా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్‌డిఓలు బదిలీలు చేపట్టి



2లో...

# పాలేరు వాగులో జోరుగా ఇసుక దందా



- సరిహద్దులు దాటుతున్న ఇసుక
- చోద్యం చూస్తున్న అధికారులు

16లో...

# ప్రభుత్వ పాఠశాలల్లో పఠనోత్సవం

మొదటి పేజీ తరువాయి

కలిగి ఉండాలి. లేని పక్షంలో చదువుతున్న చదువుకు సార్థకత లేకుండా పోతుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మరో అడుగు ముందుకేసి ఈ విద్యా సంవత్సరం కూడా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నేటి నుండి జులై 31 వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పఠనోత్సవ కార్య క్రమాన్ని అమలు చేయనున్నారు. 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు పఠనోత్సవం నిర్వహిస్తారు. కొందరు విద్యార్థులు ధారాళంగా చదవలేకపోతున్నారు. తరగతిలో ప్రతి విద్యార్థి ధారాళంగా చదవాలి. ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షణ చేస్తూ చదవడంలో విద్యార్థులు పూర్తి స్థాయి సామర్థ్యాలు కలిగి ఉండేలా చూడాలి. ఈ క్రమంలో పుస్తక పఠనానికై ఒక పీరియడ్ కేటాయిస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. నిత్యం ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు విద్యార్థులతో తరగతి గదుల్లో 10 నిమిషాలు బాహ్య పఠనం చేయించాలి. చార్టు, నల్లబల్లలపై పదాలను రాసి ప్రదర్శించాలని విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కఠినమైన పదాలను ఒకటికి నాలుగుసార్లు చదివించాలి. గ్రంథాలయ పీరియడ్‌లో విద్యార్థులతో కథల పుస్తకాలు చదివించాలి. మూడు రోజులు మాతృభాషలో మరో మూడు రోజులు ఆంగ్ల భాషకు సంబంధించి కథల పుస్తకాలు చదివించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాలు ఉన్నాయి. గ్రంథాలయాల కమిటీలు కూడా ఏర్పాటు చేయాలి. విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా గ్రంథాలయాల్లో పుస్తకాలను ఎంచుకుని విద్యార్థులందరూ చదివేలా ప్రోత్సహించాలి. చదవడంలో విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి అందుకు అనుగుణంగా గ్రూపులుగా విభజించి ఒకరికొకరు సహాయం చేసుకునేలా ప్రోత్సహించాలి. రోజూ ప్రార్థనా సమయంలో ఇద్దరు, ముగ్గురు విద్యార్థులతో పుస్తకాలు చదివించాలి. ఇంటి వద్ద చదువుకునేలా తల్లిదండ్రులకు చదివి వినిపించేలా పాఠశాల గ్రంథాలయాల నుండి పుస్తకాలతో పాటు మ్యాగజైన్స్ కూడా ఇవ్వాలి. విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచేందుకు ప్రతి శనివారం పఠన పోటీలు నిర్వహించాలి. విద్యార్థులతో చదివించేటప్పుడు వీడియోలు తీసి గ్రూప్‌ల్లో పెట్టాలి. వీటిని జిల్లా, రాష్ట్ర స్థాయిలో తల్లిదండ్రులకు పంపాలి. ప్రతి నెల మూడవ శనివారం పేరెంట్స్‌తో సమావేశం నిర్వహించి విద్యార్థులను చదివించి మంచిగా చదివే విద్యార్థులను అభినందించాలి. విద్యార్థుల పుట్టిన రోజు సందర్భంగా బహుమానంగా పుస్తకాలు ఇవ్వాలి. అన్ని పాఠశాలల్లో జులై 10 నుండి 15 వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించాలి. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించాలి. ప్రముఖులు పాఠశాలలను సందర్శించినప్పుడు విద్యార్థులు వారి ముందు పఠించేలా ప్రోత్సహించాలి. జులై 15న పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించాలి. ఎంత మంది విద్యార్థులు ధారాళంగా చదువుతున్నారు, ఎంత మంది చదవడంలో వెనుకబడి ఉన్నారో గుర్తించి వివరాలన్నీ ఉపాధ్యాయుల వద్ద సిద్ధంగా ఉంచుకోవాలి. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని పాఠశాలలను నెలకొకసారి సందర్శించాలి. కాంప్లెక్స్ సమావేశాల్లో ఈ అంశాలను చర్చించాలి. మండల విద్యాశాఖ అధికారులు, నోడల్ అధికారులు తొలిమెట్టును పరిశీలించినట్లుగానే పఠనోత్సవ కార్యక్రమాన్ని కూడా పర్యవేక్షించాలి. జిల్లా స్థాయిలో నెలకొకసారి మండల విద్యాశాఖ, నోడల్ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. రాష్ట్ర స్థాయిలోని ఎస్‌సీఈఆర్‌టి, సమగ్ర శిక్ష అధికారులు ఆయా జిల్లాల్లో ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తే ఆశించిన ఫలితాలను సాధించవచ్చు. తొలిమెట్టు ద్వారా ఏ రకమైన ఫలితాలు సాధించారో పఠనోత్సవాన్ని కూడా అందరి కృషితో అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, నోడల్, విద్యాశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించి పఠనోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తే విద్యార్థులు ధారాళంగా చదవడంలో సఫలీకృతులవుతారు.

# రాష్ట్రంలో అధికారం హస్తగతం చేసుకుంటాం

మొదటి పేజీ తరువాయి

చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌కు ప్రజలు ఆదరణ చూపుతున్నారని జరగబోయే ఎన్నికల్లో 100 ఎమ్మెల్యే సీట్లలో కాంగ్రెస్ గెలిచి తీరుతుందని, అధికారాన్ని హస్తగతం చేసుకుంటుందని భట్టి ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రవేశపెట్టినా పూర్తి స్థాయిలో అమలుకు నోచని పరిస్థితి ఏర్పడిందన్నారు. ధరణిని ప్రవేశపెట్టడంతో ఎంతో మంది రైతులు భూములను కోల్పోయారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ స్వార్థ ప్రయోజనాలకై ధరణిని ప్రవేశపెట్టారన్నారు. స్వచ్ఛంధ పదవీ విరమణ పొందిన మాజీ సీఎస్ సోమేష్ కుమార్‌ను తిరిగి రాష్ట్రంలో బాధ్యతలు అప్పగించడం ముఖ్యమంత్రికి తగదన్నారు. గ్రామాల్లో బెల్టుషాపులను ఇబ్బడి ముబ్బడిగా ఏర్పాటు చేయించిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. 24 గంటలు గంటలు కరెంట్ సరఫరా చేస్తున్నామని ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి జగదీష్‌రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యుత్ ప్లాంట్లతోనే నేటికీ విద్యుత్ సరఫరా అవుతుందని, ఇందులో బిఆర్ఎస్ ప్రభుత్వం గొప్పతనమేమీ లేదన్నారు. పాదయాత్రలో తాను అడిగే ప్రశ్నలకు ముక్కుసూటిగా సమాధానం చెప్పాలని భట్టి సవాల్ విసిరారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఆస్తులు అమ్ముకుని ప్రజలకు సేవ చేస్తే నేడు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని, అధికార పార్టీ నాయకులు ఆస్తులను కూడబెట్టుకుంటున్నారన్నారు. సూర్యాపేట గడ్డ త్యాగాలకు నిలయమని తెలంగాణ రాష్ట్రం సాధించడంలో జిల్లా ప్రజలు ప్రముఖ పాత్ర పోషించారన్నారు. తొమ్మిదేళ్లలో ఏమి ప్రగతి సాధించారని దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారని ఆయన ప్రశ్నించారు. నేటికీ గ్రామాల్లో ప్రజల జీవితాల్లో ఏ మేరకు మార్పు తీసుకువచ్చారో అధికార పార్టీ నాయకులే తెలియజేయాలన్నారు.

కొంత మంది అర్హులకు నేటికీ ప్రభుత్వ పథకాలు చేరలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను బిఆర్ఎస్ నాయకులు అపహాస్యం చేశారన్నారు. నీళ్లు వృధాగా సముద్రంలోకి పోకుండా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి శ్రీపాద, ఎల్లంపల్లి ప్రాజెక్టులను నిర్మించి అక్కడి నుండి నీళ్లను మిడ్‌మానేరు, లోయర్ మానేరు, కాకతీయ కాలువలకు వచ్చేలా చేశారన్నారు. కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు తవ్విన కాలువల ద్వారానే నీళ్లు వస్తున్నాయన్నారు. నీళ్లు తెచ్చిన కాంగ్రెస్ నాయకులను అభినందించాల్సింది పోయి అధికార పార్టీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ విషయాలపై జిల్లా అధికార పార్టీ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ నాయకులను విమర్శించడం మానుకోవాలన్నారు. సూర్యాపేటలో 5 వేల మంది పేదలకు ఇళ్లు ఇచ్చింది కాంగ్రెస్ అన్నారు. యాదాద్రి పవర్ ప్రాజెక్టును పూర్తి చేయలేకపోయారని, మరెన్నో ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. పాదయాత్రకు వస్తున్న ఆదరణను చూసి బిఆర్ఎస్ నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు ఈ సమావేశంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, నల్లగొండ పార్లమెంట్ ఇంచార్జి నిరంజన్, సినీ నిర్మాత బండ్ల గణేష్, టిపిసిసి కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి, పీపుల్స్ మార్చ్ కన్వీనర్ అబ్దుల్లా, అధికార ప్రతినిధులు జ్ఞానసుందర్, వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ బదిలీలకు కసరత్తు

మొదటి పేజీ తరువాయి

అనంతరం మిగతా డిపార్ట్‌మెంట్ల అధికారుల బదిలీలు చేపట్టనున్నట్లు సమాచారం. ఎన్నికల నిర్వహణకు 50 రోజుల ముందుగా తహసీల్దార్ల బదిలీలు ఉంటాయని తెలుస్తుంది. ఈ బదిలీలు జోన్ లేక జిల్లాల ప్రాతిపదికన జరుగుతాయా? అన్న దానిపై ఉత్కంఠ నెలకొంది. జిల్లాల ప్రాతిపదికన చేపట్టాలని ఎన్నికల కమిషన్‌కు వినతులు వెళ్లినట్లు సమాచారం. ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న వారికి కీలక పోస్టులు ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం తహసీల్దార్లలో బదిలీలు కూడా పెద్ద ఎత్తున చేపట్టనున్నారు. కొన్ని జిల్లాల కలెక్టర్ల బదిలీలు కూడా జరుగుతున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సుమారు 85 కు పై చిలుకు తహసీల్దార్ కేడర్ అధికారులు ఉన్నారు. వీరందరిని ఇప్పుడు దశలవారీగా బదిలీ చేసేందుకు జాబితా రూపకల్పన జరుగుతున్నట్లుగా తెలుస్తుంది. వాస్తవానికి వీకి కంటే ముందుగా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీఓల బదిలీలు జరగనున్నాయి. అదే సమయంలో మిగతా డిపార్ట్‌మెంట్ల అధికారుల బదిలీలకు కూడా ఇప్పటికే ప్రక్రియ మొదలైనట్లు తెలుస్తోంది. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఇప్పటికే చెక్‌పోస్టులు చేశారు. ఎన్నికల నిర్వహణ తేదీకి సుమారు 45 రోజుల నుంచి 50 రోజుల్లో ముందుగా తహసీల్దార్ల బదిలీలు ఉంటాయని తెలుస్తోంది. అంటే అక్టోబర్ మాసంలో స్థాన చలనం జరగనున్నట్లు తెలుస్తోంది. 2014, 2018 ఎన్నికల సమయంలోను ఇదే విధంగా జరగదని కొంతమంది తహసీల్దార్లు గుర్తు చేస్తున్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికలు డిసెంబర్‌లో, లోక్‌సభ సాధారణ ఎన్నికలు వచ్చే ఏడాది మార్చి చివరలో జరగనుండడంతో మూడు నుంచి నాలుగు నెలలు గడువు ఉండడంతో సొంత జిల్లాను వదిలి 8 నెలల వరకు విధులు నిర్వహించాల్సి వస్తుందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఎన్నికల నిర్వహణలో భాగంగా రెవెన్యూ, ఇతర శాఖ అధికారుల బదిలీలు జోన్‌లా? జిల్లాల ప్రాతిపదికన జరుగుతాయో? అన్న దానిపై ఉత్కంఠ నెలకొంది. ఒక జోన్ నుంచి మరో జోన్‌లోకి బదిలీలు చేపట్టడం ద్వారా ప్రస్తుతం నివాసం ఉంటున్న ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించడం ఇబ్బంది అవుతుందన్న అభిప్రాయాన్ని రెవెన్యూ అధికారుల సంఘం నేతలు, అధికారులు ఎలక్షన్ కమిషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. జోన్ పరిధిలో ఉండే జిల్లాలకు బదిలీ చేయడం ద్వారా కుటుంబ సభ్యులకు దూరం కాకుండా ఉంటామనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు సమాచారం. గతంలో తెలంగాణలో 10 జిల్లాలు ఉండగా రాష్ట్రం ఏర్పడిన తర్వాత 33 జిల్లాలు ఏర్పాటు చేశారు. తద్వారా మొత్తం 33 జిల్లాలను ఏడు జోన్లు, రెండు మల్టీ జోన్లుగా ఏర్పాటు చేశారు.

యాదాద్రి జోన్ పరిధిలో : నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, జనగాం, జిల్లాలు వస్తాయి.

మల్టీ జోన్ పరిధిలో మూడు జోన్‌లు : యాదాద్రి భువనగిరి, నల్గొండ, సూర్యాపేట, జనగామ

చార్మినార్ : మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్

జోగులాంబ గద్వాల్ : మహబూబ్‌నగర్, రాయణపేట, జోగులాంబ గద్వాల్, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాలు ఉన్నాయి.

# పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

కొండమల్లేపల్లి, జూన్ 24

ప్రభాతవార్త




ఇటీవల హుజూరాబాద్‌లో జరిగిన సంఘటన అజయ్ ముదిరాజ్ బిఎస్ఆర్ టివి రిపోర్టర్‌ను పాడి కౌశిక్‌రెడ్డి ఎంఎల్‌సి కులంపేరుతో దూషిస్తూ తిట్టడం జరిగింది. దానికి నిరసనగా కొండమల్లేపల్లి చౌరస్తాలో పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు తాళ్ల అంజయ్యముదిరాజ్ మాట్లాడు తూ ముదిరాజులపై జరుగుతున్న దాడులను ఖండించారు. ఇలాంటి దాడులు ముదిరాజులపై ఇలాంటి దాడులు జరగడాన్ని ఉపేక్షించబోమని ఈదుస్థితిలో పాల్పడిన ఎంతి వారినైనా వదిలిపెట్టమని రాష్ట్ర బిసి జనాభాలో ముదిరాజులు సింహభాగం అని ముదిరాజుల జోలికొస్తే తగిన గుణపాఠం చెప్తామన్నారు. ఈకార్యక్రమంలో తాళ్ల శంకర్ ముదిరాజ్, మూడం కృష్ణయ్య ముదిరాజ్, తాళ్ల సురేష్ ముదిరాజ్, గుణమెని మల్లేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లిఖార్జున స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ, 25జూన్, ప్రభాతవార్త:



శ్రీశైలం శ్రీ భ్రమరాంబికామల్లిఖార్జున స్వామివారిని ఆదివారం దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వేదపండితులచే ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## జూలై 3న స్పోర్ట్స్ స్కూల్ అడ్మిషన్‌లు

–మండల విద్యశాఖాధికారి వి.శ్రీధర్

ఆత్మకూరు (ఎం), ప్రభాతవార్త : 2023 –24వ సంవత్సరానికి హాకీంపేట స్పోర్ట్ స్కూల్ అడ్మిషన్‌లు పొందుటకు మండల స్థాయి సెలక్షన్‌లో జూలై 3,2023న అనగా సోమవారం ఆత్మకూరు మండల హెడ్‌క్వార్టర్‌లో గల జడ్పీహెచ్‌ఎస్ ఆత్మకూరు నందు సెలక్షన్స్ నిర్వహించ బడునని, 4,5 తరగతుల బాల,బాలికల ఎంపికలు జరుపబడునని మండల విద్య శాఖాధికారి వి.శ్రీధర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..మొత్తం 9అంశాలలో స్పోర్ట్స్ టెస్ట్ నిర్వహించబడుని, ఇందు కు హాజరు కాబోయే విద్యార్థిని, విద్యార్థులు డేట్ ఆఫ్ భర్త్ ప్రూఫ్ బోనఫైడ్ సర్టిఫికేట్ ఆధార్ కార్డు,రెండు ఫోటోల ను తీసుకుని ఆత్మకూరు మండల ఇంచార్జ్ ఇందిరాప్రియా పీఈటీ 9948414871ను సంప్రదించాలని అన్నారు. 4వ తరగతి అడ్మిషన్ కొరకు విద్యార్థిని, విద్యార్థులు సెప్టెంబర్ 1, 2014 నుండి అక్టోబర్ 31,2013 నుండి ఆగష్టు 31,2014 మధ్య జన్మించి ఉండాలని, 5వ తరగతికి సెప్టెంబర్ 1, 2023 ఆగష్టు 31,2014 మధ్య జన్మించి ఉండాలని అన్నారు.కావున జూలై 03,2023 సోమవారం రోజున జరిగే మండల స్థాయి స్పోర్ట్స్ సెలక్షన్స్ లిస్ట్ ఆసక్తి కలిగిన కావున తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకురావాలని సూచించారు.

# బస్ షెల్టర్‌ను ధ్వంసం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని ధర్నా

*మర్రిగూడ, జూన్ 25 ప్రభాతవార్త*

మండల పరిధిలోని లెంకలపల్లి గ్రామంలో గత కొన్నేళ్ళ క్రితం నిర్మించిన బస్టాండ్‌ను గుర్తు తెలియని దుండగులు కూల్చివేసినందుకు నిరసనగా గత రెండు రోజులుగా గ్రామస్తులు నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సర్వే నెంబర్ 130లో నిర్మించబడిన బస్ షెల్టర్‌ను కావాలని కొంత మంది ధ్వంసానికి పాల్పడినట్లు ఆరోపించారు. గతంలో ఈ స్థలం వివాదాస్పదంలో ఉన్నందున దుండగులు ఇదే అదునుగా కూల్చి వేశారని, ఈ విషయంపై సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని నిందితులను గుర్తించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే అదే ప్రదేశంలో బస్టాండ్‌ను యధావిధిగా నిర్మించడానికి అధికారులు చొరవ చూపాలని కోరారు. శనివారం గ్రామస్తులు రహదారిపై బైటాయించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే. మర్రిగూడ ఎస్ఐ రంగారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని ప్రభుత్వ బస్ షెల్టర్‌ను కూల్చివేసిన దుండగులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు. అనంతర ం గ్రామస్తులు ఈ విషయమై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాధు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఏర్పుల వెంకటయ్య, మల్లయ్య, యాదయ్య, సురేష్, హరీష్, మానుపాటి అంజయ్య, సంజీవ, మల్లమ్మ, సుగుణమ్మ, వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం

*నడిగూడెం, జూన్ 25 ప్రభాతవార్త*



మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా మండలంలోని రత్నవరం గ్రామంలో బిజెపి నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. గోడలకు స్టిక్కర్లు అంటించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను తెలంగాణలో విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలను చైతన్యపరచాలని బిజెపిని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు బండారు శోభారాణి, ఉపాధ్యక్షులు లతీఫ్, నాయకులు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

*నడిగూడెం, జూన్ 25 ప్రభాతవార్త*



ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) తెలంగాణ రాష్ట్ర 8వ మహాసభలు జూలై 4,5 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో నిర్వహిసు ్తన్నందున విజయవంతం చేయాలని కోరుతూ మండలంలోని కాగిత రామచంద్రాపురం గ్రామంలో ఆదివారం ఆ సంఘం నాయకులు మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా పీవైఎల్ నాయకులు బాదె నాగరాజు మాట్లాడుతూ నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికై పోరాడుతున్నది ప్రగతిశీల యువజన సంఘమన్నారు. దశాబ్దాలుగా యువత ఎదుర్కొంటున్న సమస్యల పట్ల నిరంతరం పోరాడుతూ తెలంగాణ రాష్ట్ర 8వ మహాసభలు జరుపుకుంటున్నట్లు, ఈ మహాసభలకు విద్యార్థులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యగ యువతకు ఉపాధి కల్పించడంలో విఫలమయ్యాయని, నిరుద్యోగ భృతి ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పవన్, కార్తీక్, గణేష్, నాగరాజు, రాంబాబు, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న పశువుల లారీ పట్టివేత

*కోదాడ రూరల్, జూన్ 25 ప్రభాతవార్త*

మండల పరిధిలోని రామాపురం క్రాస్‌రోడ్డు వద్ద కంటైనర్‌లో అక్రమంగా తరలిసు ్తన్న 38 పశువులను రూరల్ పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా విజయవాడ వైపు నుండి తమిళనాడుకు డిసిఎం కంటైనర్‌లో 38 ఆవులను తరలిస్తుండగా పట్టుకున్నారు. వారిని అదుపులోకి తీసుకుని ఆవులను హై ద్రాబాద్‌లోని గోశాలకు తరలించారు. తెలంగాణ గోవు నిరోధక చట్టం, జీవ హింస నిరోధక చట్టం కింద నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ సాయి ప్రశాంత్ తెలిపారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు

*మునగాల, జూన్ 25 ప్రభాతవార్త*



వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశానుసారం ఆదివారం డాన్ టు డస్క్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ పవిత్రం శ్రీనివాస్, ప్రోగ్రాం కోఆర్డ నేటర్ తాళ్లపెల్లి రాములు ముఖ్య అతిథులుగా విచ్చేసి మూడు సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టారు. వాసవి క్లబ్ గ్రేటర్, ఫ్యామిలీస్, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో పాలకుర్తి గాయత్రి పిలుపు మేరకు సేవా కార్యక్రమాలను చేపట్టారు. పేద ఆర్యవైశ్య కుటుంబాలకు నిత్యావసర సరుకులు, 25 కెజిల చొప్పున బియ్యం పంపిణీ, 30 మంది గర్భిణీలు, నిరుపేద మహిళలకు చీరెల పంపిణీ, హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం, పెట్రోల్ బంక్, వాసవి భవన్‌ల వద్ద 10 సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా గవర్నర్ వంగవేటి వెంకట గురుమూర్తి, వాసవి క్లబ్ అధ్యక్షుడు కాపర్తి మణికఠకుమార్, అర్వపల్లి పద్మ, తోట రమాదేవి, చక్క కిషోర్, అర్వపల్లి రామారావు, చిల్లంచర్ల శ్రీదేవి, వంగవేటి శ్రీలక్ష్మి, పోలిశెట్టి నవీన్, పివిడి ప్రసాద్, ప్రతాపని సతీష్‌కుమార్, వాసా శ్రీనివాస్, వంగవేటి లోకేష్, బోనాల సైదారావు, నల్లపాటి నాగేశ్వరరావు, వాసవి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన పిల్లి రామరాజు యాదవ్

*కనగల్, జూన్ 25 ప్రభాతవార్త*

మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన పర్స నబోయిన చైతన్య ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కోమాలోకి వెళ్లడంతో విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ ఆదివారం జిల్లా కేంద్రంలోని లివర్ నిమ్స్ హాస్పిటల్‌కు చేరుకుని చికిత్స పొందుతున్న చైతన్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య అందించాలని కోరిన కుటుంబ సభ్యులకు మనోధైర్యం తెలియజేసి అనంతరం ఆర్థిక సహాయంగా రూ. 20 వేల చెక్కును అందజేశారు. అదే విధంగా బోయినపల్లి గ్రామానికి చెందిన పర్స నబోయిన వెంకన్న ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడడంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జ్యోతి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆయనను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైదు ్యలకు సూచించారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 5 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమాల్లో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ

*కోదాడ రూరల్, జూన్ 25 ప్రభాతవార్త*



వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం కోదాడ వాసి తోట రంగమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు తోట మోహన్‌రావు, రంగారావులు బస్టాండ్ సెంటర్‌లో 100 మంది బీదవారికి, పాదచారులకు పండ్లు, బిస్కెట్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పలవంచు అశోక్‌కుమార్ నాగజ్యోతి, కార్యదర్శి ఉప్పలవంచు శ్రీనివాసరావు, పృధ్వీభవాని, కోశాధికారి శ్రీరంగం లక్ష్మణ్, భవాని, జోన్ చైర్మన్ బండారు శ్రీనివాసరావు, ఝాన్సీలక్ష్మి, వాసవి క్లబ్ కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, దాతలు మోహన్‌రావు, రమేష్ పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

*కోదాడ టౌన్, జూన్ 25 ప్రభాతవార్త*



యువత తాము ఎంచుకున్న క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు బొల్లం కళ్యాణ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ది కోదాడ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు భోజన వసతి కల్పించిన రంగశెట్టి రంగారావును ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు లంకెల నిరంజన్‌రెడ్డి, ఖాజాభాయ్, ఎస్‌కె మదార్, దమ్ము శ్రీనివాస్, చిన్న, విష్ణువర్ధన్‌రావు, చాపల రామారావు, పంది తిరపయ్య, పాముల భాస్కర్, క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను వేధించడం మానుకోవాలి

*మునగాల, జూన్ 25 ప్రభాతవార్త*



తల్లిదండ్రులను వేధించడం మానుకుని వారిని మరింత ప్రేమగా చేసుకోవాలని వయోవృద్దుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆరె రామకృష్ణారెడ్డి అన్నారు. వయోవృద్దుల వేధింపుల అవగాహన వారోత్సవాల సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబానికి మార్గదర్శకులుగా ఉన్న పెద్దలను పిల్లలు విస్మరించరాదన్నారు. తల్లిదండ్రుల పోషణ పిల్లల కనీస భాద్యత అన్నారు. జిల్లాలో డే కేర్ సెంటర్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో వృద్దాశ్రమాన్ని ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వయోవృద్దులకు ఉచిత బస్సు, రైలు పాస్‌లతో పాటు ఉచిత ఆరోగ్య భీమా ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎస్ఐ లోకేష్‌ఖు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముస్కుల గోవిందరెడ్డి, జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, జిల్లా కమిటీ సభ్యురాలు నాగిరెడ్డి విజయమ్మ, ఉప్పుల పిచ్చమ్మ, లింగారెడ్డి, ఆరె వెంకటరెడ్డి, ఎలకా జానిరెడ్డి, భిక్షమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలి

*మర్రిగూడ, జూన్ 25 ప్రభాతవార్త*

ముదిరాజ్ కులస్తుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తించిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని ప్రభుత్వ ం వెంటనే బర్తరఫ్ చేసి ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ యూత్ ఉపాధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన స్థానికంగా విలేరుకరులతో మాట్లాడుతూ హుజూరాబాద్‌లో మీడియాలో పనిచేస్తున్న అజయ్‌ను దుర్భాషలాడడంతో పాటు ముదిరాజ్ కులంను అసభ్య పదజాలంతో ధూషించిన కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యం ఇస్తున్న తెలంగాణ ప్రభుత్వం ఉద్యమకారులను పక్కనపెట్టి ఇటువంటి వ్యక్తులకు పదవులు ఇచ్చి కులాల మీద, జాతుల మీద అహంకారంతో దూషించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముదిరాజ్ కులస్తుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తించిన కౌశిక్‌రెడ్డి వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముదిరాజ్ కులస్తులందరికీ క్షమాపణలు చెప్పాలని, ప్రభుత్వం వెంటనే అతడిని ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా రానున్న రోజుల్లో కౌశిక్‌రెడ్డిని అడుగడుగునా అడ్డుకుంటామని హెచ్చరించారు.

## బిజెపితోనే దేశం సురక్షితం

ప్రభాతవార్త, సూర్యాపేట



ఎమర్జెన్సీ డే సందర్భంగా పట్టణంలో ఆదివారం బిజెపి ఆధ్వర్యంలో మేధావుల సమావేశం జరిగింది. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బిజెపితోనే దేశం సురక్షితంగా ఉంటుందని పేర్కొన్నారు. దేశం గొప్పదని చెప్పేది భారతీయ జనతా పార్టీ అన్నారు. ఎమ ర్జెన్సీకి వ్యతిరేకంగా ఆర్ఎస్ఎస్ దేశవ్యాప్తంగా పోరాడిందన్నారు. దేశంలో ఎమర్జెన్సీని విధించిన ఇందిరా గాంధీ ఆర్ఎస్ఎస్‌ను నిషేధిం చిందన్నారు. ఇందిరా గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు దేశంలో అప్రజా స్వామిక ఎమర్జెన్సీ విధించారన్నారు. తెలంగాణలో కూడా కెసిఆర్ నియం తృత్వ విధానాలను అవలంభిస్తూ అప్రకటిత ఎమర్జెన్సీ విధించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, నాయకులు పాల్గొన్నారు.

## చీరెలు, నిత్యావసర సరుకుల పంపిణీ

ప్రభాతవార్త, సూర్యాపేట




వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సూర్యాపేటలో డాన్ టు డస్క్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అదనపు కోశాధికారి కె. శ్రీనివాస్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. పలు సంస్థలకు వాటర్ కూలర్ల పంపిణీ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, నోట్ బుక్స్ పంపిణీ చేస్తు న్నట్లు తెలిపారు. మహిళలకు, రైతులకు పనిముట్లు, నిరుపేదలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు ప్రవీణ్, శ్రీనివాస్, శ్యాంసుందర్, నాగరాజు, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గోనకల్‌లో ఉచిత వైద్యశిబిరం

డిండి, జూన్ 25 ప్రభాతవార్త



డిండి మండలంలోని గోనకల్‌లో వనస్థలిపురం ఓంసాయిరాం గ్రామ సేవ సాయిసేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ఉచిత కంటి వైద్యసేవలను నిర్వహించి మందులను, అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి బొల్లె మంజుల శైలేష్, గ్రామస్తులు, సాయిరాం సేవా సమితి సభ్యులు, వైద్యులు పాల్గొన్నారు.

## వ్యవసాయ భూమిలో కరెంట్ షాక్‌తో రైతు మృతి

మేళ్ళచెరువు జూన్ 25 ప్రభాతవార్త



మండలంలోని శివబాలాజీ నగర్‌తండా పరిధిలో ఆదివారం తన వ్యవసాయ భూమిలో రైతు బాణావత్ చంద్రియ (60) పొలం పనులు చేస్తుండగా కరెంటు స్థంభం వద్ద వేలాడి ఉన్న వైరు చూడక కరెంట్ వైరు తగలడంతో రైతు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య మోతీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దరా ్యప్తు చేస్తున్నామని ఎస్ఐ సురేష్‌యాదవ్ తెలిపారు.

# గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలే లక్ష్యం

### ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ రాపోలు రఘునందన్

కట్టంగూర్, జూన్ 25 ప్రభాతవార్త






గ్రామీణ ప్రాంతాల్లో ఉచితంగా వైద్యసేవలను అందించడమే ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) లక్ష్యమని ఆ సంఘం నకిరేకల్ అధ్యక్షులు డాక్టర్ రాపోలు రఘునందన్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని ఈదులూరులో ఐఎంఎ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని డాక్టర్ రఘునందన్ ప్రారంభించారు. ఈసందర్భంగా డాక్టర్ రఘునందన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు సేవలందించాలన్న సంకల్పంతోనే ఐఎంఎ మారుమూల ప్రాంతాల్లో ఈ శిబిరాలను ఏర్పాటుచేసి పేదలకు ఉచిత వైద్యచికిత్సలతోపాటు, ఉచితంగా మందులను, సలహాలను, సూచనలను అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా దాదాపు రూ.1లక్ష విలువ చేసే మందులను ఉచితంగా పంపిణీ చేసినట్లు డాక్టర్ రఘునందన్ వెల్లడించారు. స్థానిక సర్పంచి అయితగోని నారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి తవిడబోయిన భవాణీ, డాక్టర్ కె.గౌతమ్‌రెడ్డి,డాక్టర్ సోమ సంతోష్,డాక్టర్ శ్రీనాథ్‌నాయుడు,డాక్టర్ జి.వెంకటరమణ, డాక్టర్ జి.పూర్ణచందర్, డాక్టర్ రవికిరణ్, డాక్టర్ రమేష్‌కుమార్, డాక్టర్ రాకేష్, డాక్టర్ రాపోలు మంజుల, డాక్టర్ యానాల జ్యోతి,డాక్టర్ కె.సుష్మ,డాక్టర్ సిహెచ్ మణిదీప్, డాక్టర్ వెంకన్న,స్థానికులు నకిరెకంటి వెంకన్న,నార్ల అంజమ్మ,రాణి,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పట్ల పారదర్శకంగా వ్యవహరించాలి

### - సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్

హుజూర్‌నగర్ జూన్ 25 ప్రభాతవార్త



రైతుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారదర్శకంగా వ్యవహరించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం సూర్యపేట జిల్లా హుజూర్‌నగర్ సిపిఐ ముఖ్య నాయకులు సమావేశమై మాట్లాడుతూ రైతుల పేరిట సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నా మంటూ రైతు వ్యతిరేక విధానాలను ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని విమర్శించారు. రాబోవు సీజన్‌లో రైతులు ఇబ్బందులు పడకుండా నాణ్య మైన విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. నకిలీ విత్తనాలను పంపిణీ చేస్తున్న వ్యాపారులపై కఠినంగా పిడి యాక్ట్‌ను అమలు చేయాలన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులకు కలగకుండా విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు.రాష్ట్రంలో రూ.లక్ష రుణమాఫీని ఏకకాలంలో అమలు చేయాలని రైతు సమస్యలపై నేడు సిపిఐ ఆధ్వర్యంలో ఆర్డీ వో కార్యాలయం ఎదుట నిరసన తెలిపి వినతిపత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో సిపిఐ రా ష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్య దర్శి గుండు వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కట్టంగూర్, జూన్ 25 ప్రభాతవార్త



మండలకేంద్రమైన కట్టంగూర్‌లోని సాందీపని ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వవిద్యార్థులు 2007-2008 బ్యాచ్‌కు చెందిన వారు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనం జరుపుకున్నారు. ఈసందర్భంగా విద్యార్థులు తమ గురువులను పూలమాలలు, శాలువాలు, మెమొంటలోలతో ఘనంగా సన్మానించి గత స్మృతులను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ దాదాపు 15 సంవత్సరాల తర్వాత పదో తరగతి బ్యాచ్ మళ్ళీ కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈసందర్భంగా తమ గురువులైన రెడ్డిపల్లి సాగర్, పోగుల రాములుగౌడ్, పటేల్ నర్సిరెడ్డి, తండు బిక్షం, శాలి, పాండు,కృష్ణయ్య, నాగిరెడ్డి, నరహరి, ప్రకాష్, లక్ష్మీ,మద్దెల పద్మ,కళావతిలను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సుంకరబోయిన వేణు,నోముల ప్రశాంత్, వేముల రాజు, ఇర్ఫాన్, బంటు విక్రమ్, రాజేష్, రాము, సతీష్, నరేష్, సరిత,మౌనిక,లావణ్య,భవాణీ, సునీత, జ్యోతి, రాజేశ్వరి, అనురాధ, రేణుక, లక్ష్మీ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు భక్తిభావం కలిగివుండాలి

### మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్, జూన్ 25 ప్రభాతవార్త

ప్రతిఒక్కరు దైవభక్తిని కలిగివుండాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని కలిమెరలోని శ్రీఉమగిరి మల్లిఖార్జునస్వామి కల్యాణమహోత్సవానికి ఆయన హాజరై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా వీరేశం మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి దైవభక్తితోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు.ఈకార్యక్రమంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంబయ్య,మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, ఆలయ కమిటీ చైర్మన్ గుండాల మల్లేష్‌గౌడ్, పెద్ది యాదగిరి, గడుసు శంకర్‌రెడ్డి,మిట్టపల్లి శివశంకర్, గడుసు సుధీర్‌రెడ్డి, సుంకరబోయిన వెంకన్న, పోలిశెట్టి వెంకటేశ్వర్లు,దార బిక్షం,బూరుగు శ్రీను,ఐతగోని నర్సింహ,చింతల రవీందర్‌రెడ్డి, కత్తుల శంకర్, మద్దెల గణేష్, ఐతగోని సైదులు తదితరులు పాల్గొన్నారు.



# బిసి గణన చేట్టాలి..జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ అందించాలి

## -బలగం తెలంగాణ రాష్ట్ర కో-అర్డినేటర్ వెంకటనర్సయ్య

*మిర్యాలగూడ క్రైం, జూన్ 25 ప్రభాతవార్త*



బిసి గణన చేపట్టి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అందించాలని బిసి బలగం తెలంగాణ రాష్ట్ర కో-అర్డినేటర్ జటంగి వెంకటనర్సయ్య అన్నారు. అదివారం అయన స్థానికంగా బిసి బలగం కరపత్రాన్ని అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జనాభాలో 60శాతం ఉన్న బిసిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయరంగాల్లో జనాభా ప్రాతిపదికన చట్టసభలో 50శాతం రిజర్వేషన్ కల్పించకుండా ఓటు బ్యాంక్ రాజకీయాలకు వాడుకోకుండా వారిని అర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయడంతో పాటు బిసి బంధు పథకంలో అన్ని కులాలలో అర్హులైన వారందరికి ఐదు లక్షల రూపాయలందించి గొర్రెల పంపిణీ పథకంలో రెండు లక్షల రూపాయలు, బిసి మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సాహించడం, సొంత స్థలం కలిగిన వారికి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు, రెండు పడకగదుల ఇండ్ల మంజూరిలో ప్రాధాన్యత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి నియోజకవర్గ చైర్మన్ కోట శ్రీనివాస్‌రావు, ప్రధానకార్యదర్శి మురళీయాదవ్, నోముల జనార్థన్, ఎంపిటిసి మాధవరం, మాచర్ల శ్రీనివాస్, పావురాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధులో మాదిగలకు ప్రాధాన్యత కల్పించాలి

## -నియోజకవర్గ ఇంచార్జి రామాంజి సైదులు

*మిర్యాలగూడ రూరల్, జూన్ 25 ప్రభాతవార్త*



దళిత బంధు పథకం అమలులో జనాభా ప్రాతిపదికన ఎస్సీలలో అధిక జనాభా కలిగిన మాదిగలకు ప్రాధాన్యత కల్పించాలని ఎంఆర్‌పిఎస్-టిఎస్ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జి రామాంజి సైదులుమాదిగ కోరారు. అదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశంలో అయన మేమెంతో-మీకంత సాధన డిమాండ్ బహిరంగ సభ కరపత్రాన్ని అవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈఎల 30న హైద్రాబాద్‌లో జరిగే బహిరంగ సభలో ఎస్సీ వర్గీకరణ జనాభా ప్రాతిపదికన మాదిగలకు రాజకీయ రిజర్వేషన్ డప్పు-చెప్పు-ఫించన్ పథకం అమలుతో పాటు నియోజకవర్గంలో 5వేల మంది మాదిగలకు దళిత బంధు అమలు, గృహ నిర్మాణ పథకానికి ఐదు లక్షలు తదితర డిమాండ్ల సాధన కొరకు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి నూకపంగ కాశయ్యమాదిగ, జిల్లా నాయకులు ఇంద్రపల్లి శ్రీనివాస్, అందుగుల లక్ష్మణ్, మండల నాయకులు మీసాల సైదులు, కొండేటి మధు, ఏర్పుల ముత్తులు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

*నార్కట్‌పల్లి, జూన్ 25 ప్రభాతవార్త*

ప్రజలకు జరిగే అన్యాయాన్ని నిర్భయంగా ప్రశ్నించి వారికి అన్ని విధాలుగా అండగా ఉండాలనే సిద్ధాంతంతో "పవన్ కళ్యాణ్ " సారధ్యంలో ప్రజలను చైతన్య పరుస్తున్న జనసేన పార్టీని గ్రామస్థాయినుండి బలోపేతం చేయడానికి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఆ పార్టీ నకిరేకల్ ఇన్‌చార్జ్ చెరుకుపల్లి రామలింగయ్య అన్నారు.పార్టీ అధినేత ఆదేశాల మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, ఇన్‌చార్జ్ నేమూరి శంకర్ గౌడ్ నాయకులు తాళ్ళూరి రామ్, ఆరంఖాన్‌ల సూచనలు మరియు వారి పర్యవేక్షణలో గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేసి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి అన్ని గ్రామాలలో కూడా కమిటీలను నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఆదివారం మండల నూతన కమిటిని ఆయన ప్రకటించి సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు.నూతన అధ్యక్షునిగా శివకృష్ణ, ఉపాధ్యక్షుడు వినోద్ రెడ్డి, ప్రశాంత్, కార్యదర్శిగా తన్వీర్, బాలరాజ్, విజయ్ కుమార్, మస్తానయ్య , కార్తిక్, అశోక్ లతో పాటు కార్యవర్గ సభ్యులతో కూడిన కమిటిని ఆయన ప్రకటించి నియామక పత్రాలను అందజేశారు.నూతన కమిటి సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.తమ నియామకానికి సహకరించిన నాయకులకు నూతన అధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపి తమపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను పూర్తి చేయడానికి కృషి చేస్తామని అన్నారు.

# భారత రాజ్యాంగ ఫలాలు ప్రతి పౌరుడికి అందాలి

*నాంపల్లి, జూన్ 25 ప్రభాతవార్త*



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగ ఫలాలు ప్రతి పౌరునికి అందాలని మునుగోడు నియోజకవర్గ మహనీయులు ఉత్సవ కమిటీ ఇంచార్జి మల్గ మల్లయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే లాంటి మహనీయుల ఆశయాలను ప్రజలకు కరపత్రాల ద్వారా తెలియజేయాలన్నారు. అదే విధంగా కులమతాల కతీతంగా మహనీయుల అడుగు జాడల్లో నడవాలని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో మండల కన్వీనర్‌గా గాదెపాక నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అమరవీరుల ఆశయాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరె సాయిరాం, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు నారపాక ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర యాదవ్, గడ్డం గణపతి తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయలు కొనసాగించాలి

*మిర్యాలగూడ రూరల్, జూన్ 25 ప్రభాతవార్త*

తెలంగాణ సంస్కృతిలో భాగంగానే గ్రామ దేవతల అరాధన అని, సంస్కృతి సంప్రదాయాలను కొనసాగించాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర అగ్రోస్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. అదివారం మిర్యాలగూడ భారత అహార సంస్థ గోదాముల ప్రాంగణంలో నిర్వహించిన బంగారు మైసమ్మ పండుగ వేడుకలో అయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ చిట్టిబాబునాయక్, మండల అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, సర్పంచ్ బారెడ్డి అశోక్‌రెడ్డి, రవినాయక్, కార్మిక సంఘం ప్రతినిధులు శంకర్, బిక్ష, బజ్జునాయక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర మహేంద్ర సంఘం ఉపాధ్యక్షునిగా నోముల

*నేరేడుచర్లటౌన్ జూన్ 25 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర మహేంద్ర సంఘం మహేంద్ర సంఘం ఉపాధ్యక్షునిగా నేరేడుచర్లకు చెందిన నోముల మల్లేశం ఎన్నికయ్యారు. నేడు సిద్దిపేటలో జరిగిన రాష్ట్ర మహేంద్ర సంఘం సమావేశంలో ఎన్నుకున్నారు. మల్లేశం గతంలో మహేంద్ర సంఘం జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్ర ఉపాధ్యక్షునిగా, రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా పని చేశారు. ఆయన మహేంద్ర సంఘంలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ మేదరుల అభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించి మరోకసారి రాష్ట్రఉపాధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఆయన ఎన్నిక పట్ల పలువురు మేదర సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# దుర్వ్యసనాలకు బానిసై వ్యక్తి మృతి

*నేరేడుచర్లటౌన్ జూన్ 25 ప్రభాతవార్త*



దుర్వ్యసనాలకు బానిసై ఆర్థిక ఇబ్బందులతో గడ్డిమందు తాగి మృతి చెందిన సంఘటన నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని రామాపురంలో జరిగింది. ఎస్ఐ నవీన్‌కుమార్ వివరాల ప్రకారం రామాపురంకు చెందిన మెండె నాగరాజు (35) ఎలాంటి పని చేయకుండా తాగుడుకు బానిసై ఆర్థిక ఇబ్బందులతో మద్యం మత్తులో గడ్డిమందు తాగి స్పృహ తప్పి పడిపోగా 108 వాహనంలో మిర్యాలగూడ ఏరియా హాస్పటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇరువురు కుమార్తెలు ఉన్నారు. తల్లి మెండెం ఆదెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహంను పోస్టుమార్టంకు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# అనారోగ్యంతో ఉపాధ్యాయుడు మృతి

*నేరేడుచర్లటౌన్ జూన్ 25 ప్రభాతవార్త*



నేరేడుచర్ల పట్టణంలోని పోస్టాఫీస్ రోడ్డులో నివాసం ఉంటున్న బుడిగె వెంకటేశ్వర్లు (56) అనారోగ్యంతో మృతి చెందారు. టిఎస్‌యుటిఎఫ్ సంఘం సీనియర్ నాయకుడిగా పని చేస్తున్న వెంకటేశ్వర్లు గరిడేపల్లి మండలకేంద్రంలోని తుమ్మాయిగడ్డ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. నెల రోజుల క్రితం తీవ్ర అనారోగ్యానికి గురైన వెంకటేశ్వర్లు హైద్రాబాద్‌లోని ఏఐజి ఆస్పత్రిలో చేరి 25 రోజులుగా చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో ఆదివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతిపట్ల టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సిరికొండ అనిల్‌కుమార్, సంఘం ప్రతినిధులు నర్సింహారావు, అక్కయ్య, కృష్ణయ్య, రవీందర్‌రెడ్డి, నాగేశ్వరరావు, పిఆర్‌టియు పాలకవీడు మండల అధ్యక్షుడు కొణతం వెంకటరెడ్డి, నేరేడుచర్ల ప్రతినిధులు చల్లా ప్రభాకర్‌రెడ్డిలు సంతాపం వ్యక్తం చేశారు.

# డ్రైనేజి పనుల పరిశీలన

*చిట్యాల, జూన్ 25 ప్రభాతవార్త*



మున్సిపాలిటీలోని 1వ వార్డు శివనేనిగూడెంలో నిర్మిస్తున్న ఓపెన్ డ్రైనేజి పనులను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆదివారం పరిశీలించారు. అక్కడున్న కాంట్రాక్టర్‌తో పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, డ్రైనేజి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, బొబ్బిలి భిక్షంరెడ్డి, రుద్రవరం యాదయ్య, కన్నెబోయిన శ్రీశైలం, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి, దాసరి నరసింహ, కన్నెబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తా - పాపయ్య

నార్కట్‌పల్లి, జూన్ 25 (ప్రభాతవార్త)



మదర్ డైరీ పాల సొసైటీ సభ్యుల సమస్యలను పరిష్కరించడానికి పూర్తి కృషి చేస్తానని షాపల్లి మదర్ డైరీ పాల సొసైటీ నూతన అధ్యక్షుడు భాషపాక పాపయ్య అన్నారు. షాపల్లి గ్రామ మదర్ డైరీ పాల సొసైటీ నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పాపయ్యను గ్రామ మాజీ సర్పంచ్ సిద్ధగోని స్వామి గౌడ్ మరియు పలువురు గ్రామ ప్రజలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నార్కట్‌పల్లి, జూన్ 25 (ప్రభాతవార్త)



మండలంలోని ఔరవాణి గ్రామానికి చెందిన ఆదిమల్ల కిరణ్ భార్య అనారోగ్యంతో గత వారం మృతి చెందగా మధ్యతరగతి కుటుంబానికి చెందిన కిరణ్ మరియు అతని ఇద్దరు పిల్లల భవిష్యత్తు దృష్ట్యా "సాయం చేద్దాం వెలుగు నిద్దాం"ఎస్‌సివిఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి భవిష్యత్తులో కూడా అండగా ఉంటామని సంస్థ సభ్యులు వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో లబ్ధిదారులు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి గ్రామస్థుల అండ

నార్కట్‌పల్లి, జూన్ 25 (ప్రభాతవార్త)



నిరుపేద కుటుంబానికి వర్గాల భేదం లేకుండా ప్రతి ఒక్కరూ కలిసి వచ్చి ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచిన వైనం అందరికీ ఆదర్శంగా నిలిచింది. మండలంలోని చిప్పలపల్లి గ్రామానికి చెందిన పోలోజు బ్రహ్మచారి కుటుంబం వడ్రంగి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబంలో బ్రహ్మచారి కుమారుడు నరసింహాచారి గత నాలుగు సంవత్సరాల నుండి పక్షవాతంతో బాధపడుతూ పది రోజుల క్రితం మృతి చెందారు. మృతుని భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. వారి కుటుంబ నేపథ్యం పూర్తిగా తెలిసిన గ్రామ ప్రజలు వర్గాలకు, వర్ణాలకు అతీతంగా అందరం మీకు అండగా ఉంటామని భరోసా ఇస్తూ వారి జీవనోపాధికి, తల్లిదండ్రుల జీవనం కొనసాగడానికి గ్రామస్థులంతా చందాలు వేసుకుని రూ.85 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయన కుటుంబానికి అందజేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి గ్రామస్థులంతా కలిసి వచ్చి అండగా భరోసా ఇచ్చి అందరికీ ఆదర్శంగా నిలిచారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

చిట్యాల రూరల్, జూన్ 25 (ప్రభాతవార్త)

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని వెలిమినేడు శివారులో జాతీయ రహదారిపై శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుండి విజయవాడ వైపు నడుచుకుంటూ వెళ్తున్న గుర్తు తెలియని వ్యక్తిని వెలిమినేడు శివారులో హనుమాన్ ఆలయం సమీపంలో అదే మార్గంలో విజయవాడ వైపు వెళ్లే గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో వ్యక్తి తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. వాహనం వ్యక్తిపై నుండి వెళ్లడంతో మృతదేహం నుజ్జు నుజ్జయి ఎవరనేది గుర్తు పట్టలేకుండా ఉంది. మృతుడు సుమారు 50-55 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నట్లు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు.

## ఈ నెల 29న ప్రగతి నివేదన సభ

తిరుమలగిరి 25 (ప్రభాతవార్త)



ఈ నెల 27న నిర్వహించాల్సిన తుంగతుర్తి ప్రగతి నివేదన సభ కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా పడినట్లు 29న కెటిఆర్ సభ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26, 27 తేదిలలో సిఎం కెసిఆర్‌తో పాటు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో కలిసి సోలపూర్, తుల్జాపూర్, పండరిపూర్ విఠలాచార్య గుడి దర్శనాలకు వెళ్లి వచ్చే కార్యక్రమం ఉన్నందున బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ సభ ఈ నెల 29న గురువారం సాయంత్రం నిర్వహించడం జరుగుతుందని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.

## మృతుల కుటుంబాలకు చేయూత

నూతనకల్ 25 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన గునుగంటి మహేష్, భాషిపాక వెంకటమ్మ, భాషిపాక నర్సయ్యలు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆదివారం వారి కుటుంబాలను పరామర్శించి తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశాల మేరకు ఒక్కొక్క కుటుంబానికి సర్పంచ్ చూడి లింగారెడ్డి 50 కేజీల బియ్యం, గ్రామశాఖ అధ్యక్షుడు తాదూరి సైదులు 25 కేజీల బియ్యం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల సైదిరెడ్డి రూ.5 వేలు ఆ మూడు కుటుంబాలకు ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మరికంటి పరమేష్, గుండు లింగయ్య, భాస్కర్, వెంకన్న, చిరంజీవి, లింగయ్య, జానిరెడ్డి, రజనీకాంత్, రాము, సాలయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి చేయూత ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

ఆలేరు, జూన్ 25, (ప్రభాతవార్త):



ఆలేరు పట్టణ సిల్క్ నగర్‌కి చెందిన చింతకింది వాసుదేవ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ విషయాన్ని తెలుసుకొని పద్మశాలి చేయూత సభ్యులు కుటుంబాన్ని పరామర్శించి బియ్యం పంపిణీ అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చింతకింది మురహరి పద్మశాలిక చేయుత సభ్యులు చిక్క శ్రావణ్‌కుమార్, వంగరి శివకుమార్, డాక్టర్ చింతకింది వెంకటేష్, గజ్జల రమేష్, చింతకింది వెంకటేష్, బేతి బాలరాజు, ఎన్నం సోమరాజు, ఎలగందుల దయాకర్, చింతకింది బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ అవార్డుకు ఎంపిక

శాలిగౌరారం 25 (ప్రభాతవార్త)



ఎన్‌హెచ్‌ఆర్‌సి జాతీయ సమావేశం మరియు అవార్డు వార్షికోత్సవ కార్యక్రమం విజయవాడలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ చైర్మెన్ డాక్టర్ పి.సంపత్, తెలంగాణ రాష్ట్ర చైర్మెన్ ఐలవేని శ్రీనివాసరావు చేతుల మీదుగా ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ డాక్టర్ పరంకుశంకు నేషనల్ అవార్డు డొక్కా సీతమ్మ అవార్డు అందుకున్నారు.

## బహదూర్ పేట నూతన పాల సంఘం చైర్మన్‌గా బర్మామధు

ఆలేరు, జూన్ 25, (ప్రభాతవార్త):



ఆలేరు మున్సిపల్ పరిధిలో 6వ వార్డు బహదూర్ పేటలో పాల ఉత్పత్తి దారుల పరస్పర సహాయ సహకార సంఘం అధ్యక్ష ఎన్నికలు ఆదివారం రోజున స్థానిక మల్లికార్జున సంఘం వద్ద 30 మంది సభ్యులతో గాను నూతన డైరెక్టర్‌లో బర్మా మధు, ఖమ్మంపల్లి బిక్షపతి, ఎన్నికయ్యారు. అనంతరం 9 మంది డైరెక్టర్‌లతో హోరా హోరీగా జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఉత్పత్తి దారుల పరస్పర సహాయ సహకార సంఘం అధ్యక్షులుగా బర్మా మధు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుల్ల సిద్దులు, దొంతుల సరేష్, కమ్మంపల్లి రాజు, సురేష్, వట్టిపల్లి శ్రీనివాస్, రాజు, మహేందర్‌రెడ్డి సూరి, సంగి విక్రమ్, రంజిత్, సిద్దులు, వట్టిపల్లి మధు, ముద్దపాక బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## దొంతిరి సోమిరెడ్డి 12వ సారి ఏకగ్రీవ ఎన్నిక

ఆలేరు, జూన్ 25, (ప్రభాతవార్త):



ఆలేరు మండల కేంద్రంలో కొలనుపాక బైరాం నగర్ గ్రామంలో పాల ఉత్పత్తిదారుల పరస్పత సహాయ సహకార సంఘం అధ్యక్ష ఎన్నికలు మామిడాల అంజయ్య అధ్యక్షతన పాడి రైతులు ఆదివారం రోజున సమావేశమై ఎన్నికల అధికారిక మామిడాల అంజయ్య సమక్షంలో దొంతిరి సోమిరెడ్డిని 12వ సారి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ఏకగ్రీవంగా నా ఎన్నికకు సహకరిస్తున్న పాడి రైతులకు సంఘ డైరెక్టర్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆలేరు అభివృద్ధి ప్రదాత శ్రీమతి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సహకారంతో పాడి రైతులు సంక్షేమం కోసం తన వంతు సహాయ, సహకారాలు ఎల్లవేళలా అందజేస్తానని తెలిపారు. పాడి రైతులకు వెన్న శాతం నమోదులో గాని, పాల పరిమాణం విషయంలో కానీ ఎలాంటి తేడాలు లేకుండా, పాల బిల్లుల చెల్లింపు జరిగేలా సంఘ సిబ్బంది చూసుకోవాలని సూచించారు.

# మూడవ సారైన టెండర్లకు మోక్షం లభించేనా

**నిధులు మంజూరైన ముందుకు సాగని పనులు**

**రెండు సార్లు టెండర్లు నిర్వహించిన ముందుకు రాని గుత్తెదార్లు**

**లింగన్నపేట లోలెవల్ వంతెనతో ఏటా తప్పని తిప్పలు**



*గంభీరావుపేట, ప్రభాతవార్త:*
మూడవ సారైన టెండర్లు దాఖలు జరిగి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణపు పనులకు మోక్షం లభించేనా అని ప్రాంత ప్రజలు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. నిధులు మంజూరైన టెండర్లకు గుత్తెదార్లు ఎవ్వరు ముందుకు రాకపోవడం హైలెవల్ బ్రిడ్జి నిర్మాణపు పనులు ఎక్కడ వేసిన గొగ్గలి అక్కడే అన్న చాందంగా వుందని ప్రజలు వాపోతున్నారు. టెండర్లకు నోటీఫికేషన్ జారి చేసిన ఎవ్వరు ముందుకు రాకపోవడం ప్రతి ఏట మాదిరిగా ఈ ఏట కూడా ప్రాంత ప్రజలకు తిప్పలు తప్పెట్లు లేదు. గంభీరావుపేట–లింగన్నపేటకు రాకపోకలు లేకుండా వున్న రోజుల్లో అప్పటి ప్రజల విజ్ఞప్తుల మేరకు లింగన్నపేట వాగుపై అప్పటి మంత్రి పాటిరాజం కృషితో లోలెవల్ వంతెనను నిర్మించారు. తదానంతరం ఈ ప్రాంతంలో రద్ది పెరిగిపోవడం, ప్రతి ఏట వర్షాకాలంలో ఎగువ మానేరు ఉప్పొంగి ప్రవహించిన ప్రతి సారి లింగన్నపేట వాగు పొంగి పొర్లి ప్రాంతంలో రాకపోకలు నిలిచిపోతున్నాయి. సిద్దిపేట–కామారెడ్డికి ప్రధానరహదారయి వుండి, లోలెవల్ వంతెనపై వరద వెళ్లిన ప్రతిసారి ప్రాంత ప్రజలు కష్టాలు ఎదుర్కొవల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. వరద వచ్చిన సమయంలో బస్సు వంతెనపై



చిక్కుకుని తృటిలో ప్రాణపాయం తప్పిన సంఘటనలు లేకపోలేదు. ప్రాంత ప్రజలు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తుల మేరకు మంత్రి కెటిఆర్ స్పందించి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి గత సంవత్సరం డిసెంబర్‌లో రూపాయలు 17 కోట్లు మంజూరు చేశారు. అడ్మినిస్ట్రేషన్ కింద 17 కోట్లు మంజూరయి, 10.50 లక్షల ఎస్టిమేషన్‌తో మొదటి సారి జనవరిలో ఆన్‌లైన్ టెండర్‌కు ఆహ్వానించారు. మొదటి సారి ఎవ్వరు టెండర్ దాఖలు చేయకపోవడంతో ఆ తదుపరి రెండవ సారి టెండర్లకు ఆహ్వానించిన గుత్తెదారులు ఎవ్వరు ముందుకు రాకపోవడం ముచ్చటగా మూడవ సారి ఇటీవల టెండర్లకు ఆహ్వానించారు. టెండర్ ప్రక్రియ పూర్తయి అగ్రిమెంట్ జరిగితే కాని గుత్తెదారు పనులు చేపట్టే అవకాశాలున్నాయి. హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి గుజరాత్, మధ్యప్రదేశ్ లేబర్లు కావల్సిండి, ముడిసరుకు తదితర కారణాలతో గుత్తెదారులు ఎవ్వరు కాంట్రాక్టు పనులు తీసుకోవడానికి ముందుకు రావడంలేదని తెలుస్తుంది. ఈ పాంత ప్రజల పుణ్యమాని ఒక వేళ మూడవ సారి టెండర్ పూర్తయి పనులు చేయడానికివ గుత్తెదారు ముందుకు వచ్చి సవ్యంగా అన్ని పనులు జరిగితే పనులు పూర్తికావడానికి కనీసం రెండేళ్లయిన పట్టె అవకాశాలున్నట్లు కనిపిస్తున్నాయి. ఈ ఏడు కూడా వర్షాకాలంలో ఎప్పటి లాగే ప్రాంత ప్రజలకు తిప్పలు తప్పెట్లుగా కనిపించడంలేదు.

**టెండర్లు పూర్తయితే పనులు ప్రారంభం**
**ఆర్అండ్‌బి ఎఇ నరేందర్**

పై విషయమై ఆర్అండ్‌బి ఎఇ నరేందర్‌ను వివరణ కోరగా రెండు సార్లు ఆన్‌లైన్ ద్వారా టెండర్లకు ఆహ్వానించిన గుత్తెదారులు ఎవ్వరు ముందుకు రాలేదని తెలిపారు. మూడవ సారి ఇటీవలనే మళ్లీ టెండర్లకు ఆహ్వానించినట్లు వివరించారు. టెండర్ల ప్రకియ పూర్తయితేకాని పనులు జరిగే అవకాశాలున్నట్లు పేర్కొన్నారు. టెండర్ల దాఖలుకై కొంత మంది గుత్తెదారులతో మాట్లాడుతున్నట్లు తెలిపారు.

# సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం

## ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు

*గుర్రంపోడు, జూన్25, ప్రభాతవార్త:*



సీఎం సహాయ నిధి పేదలకు వరమని గుర్రంపూడ్ ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు అన్నారు. హైదరాబాద్ పంజాగుట్టలోని నిమ్స్ ఆస్పత్రిలో గుర్రంపూడు మండలం కాల్వలపల్లి గుండ్లకుంట గ్రామానికి చెందిన పంగ ఎట్టయ్య అనారోగ్యంతో బాధపడుతన్న విషయాన్ని తెలుసుకున్న గ్రామ వార్డు సభ్యుడు పంగ పరమేష్ ఎట్టయ్య చికిత్స నిమిత్తం సీఎంఆర్ఎఫ్, ఎల్‌వోసీ కోసం స్థానిక ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు సమాచారం చేరవేయగా వెంటనే స్పందించి ఎమ్మెల్యే భగత్‌కుమార్ ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి పంగ ఎట్టయ్య చికిత్స నిమిత్తం రూ.1లక్ష విలువ గల ఎల్‌వోసీని బాధితుడికి ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి కేసీఆర్, ఎంపీపీకి కృతజ్ఞతలు తెలిపారు.

# కల్లూర్‌లో ఉచిత వైద్యశిభిరం

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:*



ఐఎంఎ కోరుట్ల వారి అధ్వర్యంలో మండలంలోని కల్లూర్ గ్రామాన్ని దత్తత తీసుకోని గ్రామంలో ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఉచిత వైద్యం, రక్తపరిక్షలు నిర్వహించి 250 మందికి ఉచిత మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ అధ్యక్షుడు డా. రేగొండ రాజేష్, ఐఎంఎ జనరల్ సెక్రటర్రీ డా. కటుకం జగదీశ్వర్, సీనియర్ వైద్యులు అనూప్‌రావు, విజయ్‌కుమార్, మహదేవ్, సంపత్ కుమార్, ఇంద్రనీల్, నరేష్, రవికిరణ్, రమేష్, మహిళ వైద్యురాల్లు, శ్రీలత, అనూరాధ, దీప్తి, దంతవైద్యులు నిపుణులు అనురాగ్, శ్రీనివాస్, శ్రీకాంత్, గ్రామసర్పంచ్ వనతడుపుల అంజయ్య, ఉపసర్పంచ్ సంకే రాకేష్, ఎంపీటీసీ చిట్నేని లతరమేష్ వార్డుసభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు

*కోరుట్ల, ప్రభాతవార్త*

పట్టణంలోని అయిలాపూర్‌రోడ్‌లోని శ్రీపెద్దమ్మ తల్లి ఆలయంలో బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగ ప్రతి యేడు ఆషాడ మాసంలో పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఆనావాయితీ. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ముదిరాజ్ కుల సంఘ మహిళలంతా పెద్ద ఎత్తున బోనాలను ఎత్తుకొని పురవీధుల గుండా ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సతీమణి కల్వకుంట్ల సరోజన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకొని, మొక్కులు తీర్చుకున్నారు. బోనం ఎతుకొని వచ్చి అమ్మవారికి సమర్పించగా, ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి చైర్మెన్ రాణవేని సుజాత, ఇబ్రహీం పట్నం ఎంపీపీ భీమేశ్వరి, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, వార్డు కౌన్సిలర్ పోగుల ఉమారాణిలక్ష్మిరాజం, కోఆప్షన్ సభ్యురాలు రేంజర్ల కళ్యాణ, ముదిరాజ్ సంఘ సభ్యులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

**యెఖీన్‌పూర్‌లో...**

కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన యెఖీన్‌పూర్‌లో ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లికి బోనాలను ఘనంగా సన్మానించారు. పోతరాజుల విన్యాశాలు, శివశక్తుల పూనకాల నడుమ గ్రామ వీదుల గుండా బోనాలను ఎత్తుకొని అమ్మ వారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ సంఘ సభ్యులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.





# పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణంలోని మహాత్మ విద్యానికేతన్ స్కూల్‌లో 1997–98 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మండలంలోని వెంకటాపూర్ గుట్ట ప్రాంతంలో ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థులందరూ 25సంవత్సరాల తర్వాత ఒకే చోట కలుసు కొని, పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు ఆనందంగా జరుపుకున్నారు. పలు కారణాలచే మృతి చెందిన తమ తోటి పూర్వపు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఆనాటి మరుపురాని మధురమైన సంఘటనలు, చిలిపి చేష్టలను గుర్తుకు తెచ్చుకొని ఆధ్యంతం ఉల్లాసంగా, సంతోషంగా గడిపారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరే విధంగా విద్యాబుద్దులు నేర్పినా ఆనాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుండేటి కిరణ్, గంగాధరి పరమేశ్వర్, రాజు, రఘువర్, రహీం, రాజేంద్ర ప్రసాద్, ప్రవీణ్, అశోక్, ధనుంజయ్, సందీప్, లక్ష్మీనారాయణ, విజయ్, కరుణాకర్, మహేందర్, సునీత, మానస, రూప, కవిత, అర్చన, దేవి, స్వప్న, విశాలాక్షి, జమున, పద్మ, సునీత, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

# పోస్టర్‌ను అవిష్కరించిన జగిత్యాల డిసీసీ అధ్యక్షులు

*పెగడపల్లి, ప్రభాతవార్త :*

రాజీవ్‌గాంధీ యూత్ క్విజ్ కాంపిటీషన్ సంబంధించిన కర పత్రాన్ని జగిత్యాల డిసీసీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో యువత పెద్ద ఎత్తున క్విజ్ కాంపిటీషన్‌లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

**అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి రూ.10 వేయిలు విరాళం.........**

మండలంలోని నందగిరి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి జగిత్యాల డిసీసీ అధ్యక్షులు లక్ష్మణ్‌కుమార్ తన వంతుగా రూ.10 వేయిల విరాళాన్ని కమిటి సభ్యులకు అందజేశారు. లింగాపూర్ గ్రామంలో పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, లింగాపూర్ సర్పంచ్ ఈరెల్లి శంకర్, ఎంపిటిసీ పూసాల శోభ తిరుపతి, ఉపాధ్యక్షులు తగడొండ రాజు, ప్రధాన కార్యదర్శి చాట్లవిజయ భాస్కర్, సింగల్‌విండో డైరెక్టర్లు తోట మల్లేశం, మద్దెల సుధీర్, సత్తిరెడ్డి, నాయకులు అనీల్ గౌడ్, బలరాంరెడ్డి, కుంచె రాజేంధర్, రమణారెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, అశోక్ రెడ్డి, గంగాధర్, పవన్ రెడ్డి, లింగంపెల్లి సత్యం, రాజేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కెప్టెన్ ఉత్తమ్ మీద దుష్ప్రచారం

## ప్రత్యర్థుల మైండ్ గేమ్

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతనిధి పాశం నరేష్‌రెడ్డి

తిప్పర్తి, జూన్25, ప్రభాతవార్త: టిపిసిసి మాజీ అధ్యక్షుడు నల్లగొండ లోక్‌సభ సభ్యుడు నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి పార్టీ మారుతున్నారు అంటూ దుష్ప్రచారం చేయడం అనైతికం, కుట్రపూరితమైన చర్య తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పట్ల పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్వలేని ప్రత్యర్థులు నీచమైన కుట్రలకు పాల్పడడమే ఇది దేశసేవ కోసం రక్షణ శాఖలో పనిచేసి భారతరాష్ట్రపతుల వద్ద చీఫ్ సెక్యూటిరి ఆఫీసర్ పదవి సైతం త్యాగం చేసి రాజకీయాలలోకి వచ్చిన ఉన్నతమైన విలువలు కలిగిన వ్యక్తి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి. పోటీ చేసిన ప్రథమ పర్యాయం ఓటమి చెందినప్పటికీ లఓప్రజాక్షేత్రంలో నిలిచి 5 పర్యాయాలు శాసన సభ్యునిగా, రాష్ట్ర మంత్రిగా, పిసిసి అధ్యక్షునిగా, ప్రస్తుతం పార్లమెంట్ సభ్యులుగా కాంగ్రెస్ పార్టీ సుధీర్ఘ సేవలు చేస్తున్న నాయకుని పైన నిందారోపణలు చేయడం ప్రత్యేర్థుల రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో మరియు క్యాడర్‌లో అయోమయ పరిస్థితులను సృష్టించడానికి ఆడుతున్న నీచమైన మైండ్ గేమ్. 2018 ఎన్నికలలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పరాజయం చెందిన కొద్ది నెలలలోనే జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ



చరిత్రలోనే అతి తక్కువ లోక్‌సభ స్థానాలు వచ్చిన దీనస్థితిలో కూడా ఒకే జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలు గెలిచిన ఏకైక జిల్లా నల్లగొండ. పార్టీ పట్ల నిబద్ధత, క్రమశిక్షణకు మారుపేరు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి.

# పీపుల్స్ మార్చ్ పాదయాత్ర విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

**కేతేపల్లి, జూన్ 25, ప్రభాతవార్త:** సిఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నకిరేకల్ నియోజకవర్గంలో ముగింపు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ మీడియాతో మాట్లాడుతూ రామన్నపేట, చిట్యాల, నార్కట్‌పల్లి, కట్టంగూర్, నకిరేకల్, కేతేపల్లి మండలాల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆశేష ప్రజానీకం పాదయాత్రకు తరలివచ్చి అడుగడుగునా నీరాజనాలు పలికి విజయవంతం చేసినందుకు మీడియా ద్వారా పేరుపేరున రెండు చేతులు జోడించి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, కేతేపల్లి మండల అధ్యక్షులు కంపాసాటి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, యండి యూసఫ్‌జానీ, అబ్దుల్ మజీద్, చెనగోని రాజశేఖర్‌గౌడ్, నర్సింగ్ మహేష్‌గౌడ్, వెంటెపాక సతీష్, మహిళాకాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దేవిక, చాణక్య, ప్రభు కుమార్, నల్లగొండ మహేష్, నల్లగొండ సాయి, వెంకటేష్, సురేష్, మధు, శ్రవణ్, హరీష్, మహేష్, మాచర్ల శేఖర్, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మనువాద ఫాసిస్ట్ కార్పొరేట్ విధానాలను వ్యతిరేకించాలి

## భారత్ బచావో సదస్సులో పలువురు వక్తలు




**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** భారత రాజ్యాంగాన్ని కాపాడుకొని మనువాద ఫాసిస్ట్ కార్పొరేట్ విధానాలను వ్యతిరేకించాలని పలువురు ప్రొఫెసర్లు, మేధావులు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని టిఎన్‌జీవోస్ భవన్‌లో ఆదివారం జరిగిన భారత్ బచావో నల్లగొండ జిల్లా సదస్సుకు ప్రొఫెసర్ హరగోపాల్, గాదె ఇన్నయ్య, జహీర్ అలీఖాన్, మానవ వికాస వేదిక సాంబశివరావు, అంబేద్కర్ ఫిలాసఫర్ జెబి రాజుతో పాటు పలువురు హాజరై మాట్లాడారు. ప్రజాస్వామిక లౌకిక విలువలు, ఉచిత విద్యా, వైద్యం, ఉపాధి, ప్రజా ఆస్తుల సంరక్షణ కోసం పోరాడుదామన్నారు. జాతీయ ఉద్యమ నాయకులు త్యాగాలు స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన అమరుల ఆశయాలు కనుమరుగవుతున్న సందర్భం భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం సోషలిస్టు ప్రజాస్వామిక విలువలకు భంగం కలిగించే పాలన విధానాలు దేశంలో అమలవుతున్నాయన్నారు. దేశ సంపదను ప్రజల ఆస్తులను డిమానిటైజేషన్, ప్రైవేటీకరణ పేరు మీద కార్పొరేట్ బహుళ జాతి సంస్థలకి ధారాదత్తం చేయబడుతున్నాయన్నారు. తద్వారా పర్యావరణ విధ్వంసం కొనసాగుతుందని ఆవేదనవ్యక్తం చేశారు. చరిత్రను వక్రీకరిస్తూ అంబేద్కర్ ఆలోచనల్ని, భగత్ సింగ్ త్యాగాల్ని, డార్విన్ పాఠాలను తొలగిస్తూ పాఠ్యాంశాలను తిరగరాస్తు యూనివర్సిటీలను ప్రైవేటీకరిస్తు న్నారన్నారు. ప్రతి ఒక్కరు ప్రజా ఆస్తులను సంరక్షించేందుకు భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సూచించారు. సమావేశంలో పలువురు వక్తలు వివిధ అంశాలపై మాట్లాడారు. కార్యక్రమంలో దర్శనం నరసింహ, నారాయణరెడ్డి, నాగేందర్, ఏడుకొండలు, ఎడ్ల సైదులు, భీమార్జున్‌రెడ్డి, పన్నాల గోపాల్‌రెడ్డి, జూనైద్ హాష్మి, షరీఫ్, మోహితుల్లాతోపాటు ఉపాధ్యాయ ప్రజాసంఘాలు, యువజన విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



**చిట్యాల, జూన్ 25 ప్రభాతవార్త**

వాసవి క్లబ్ లెజెండ్ చిట్యాల, వాసవి వనితా క్లబ్ చిట్యాల ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే డాన్ టు డస్క్ కార్యక్రమంలో భాగంగా స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పేదవారికి బియ్యం, చీరెలు, దుప్పట్లను పంపిణీ చేశారు. అదే విధంగా రిటైర్డ్ మిలిటరీ కిరణ్‌రెడ్డి, రైతు మెండే సైదులు, యోగా గురువు పున్న పాండులను సన్మానించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రెసిడెంట్ నంబూరి వెంకట పద్మజ, డైమండ్ స్టార్ గ్రంధి సత్య నాగనర్సింహారావు, రాయపూడి భవాని తదితరులు ఈ సందర్భంగా మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో పాటు పేదవారికి ఆర్థిక సహాయం అందజేయడం వంటి కార్యక్రమాలు చేపడుతు న్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా అధ్యక్షురాలు పందిరి గీత, మండల అధ్యక్షుడు తెరటపల్లి హనుమంతు, జిల్లా ఉపాధ్యక్షుడు బుస్సా శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు శీల సత్యనారాయణ, రంగ వెంకటేశ్వర్లు, బుద్ధ కృష్ణమూర్తి, పోల పెద్దయ్య, పోలా బాసయ్య, మండల మహిళా అధ్యక్షు రాలు పోల ధనమ్మ, శీల అనిత, పోల సరోజ, కలకుంట్ల రవి, వనమా ప్రవీణ్, పోల నవీన్‌లతో పాటు ఇమ్మడి వెంకన్న, వనమా హైమా అరుంధతి వెంకటేశ ్వర్లు, వనమా మౌనిక, పోలా సరిత తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి





**భువనగిరి ప్రభాతవార్త:** భువనగిరి మండలం ముస్త్యాలపల్లి గ్రామంలో భువనగిరి పట్టణంలోని ఆర్కె హాస్పిటల్ చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం సీసీ కెమెరాలను భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆర్కె హాస్పిటల్ చావా ఫౌండేషన్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం సంతోషకరం అన్నారు. గ్రామ ప్రజలందరూ ఈ శిబిరాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. తెలంగాణలో ప్రతీ ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడం సీఎం కేసీఆర్ కల అని అన్నారు. మహిళల ఆరోగ్యం కోసం సీఎం కేసీఆర్ ఆరోగ్య మహిళ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మహిళలందరూ ఉపయోగించుకోవాలని అన్నారు. గ్రామ ప్రజల రక్షణ కోసం గ్రామంలో మొత్తం 16 సీసీ కెమరాలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే గ్రామంలోని కులసంఘాల కోరిక మేరకు కురుమ సంఘం భవనానికి రూ.10లక్షలు, గౌడ సంఘ భవనానికి రూ.10లక్షలను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పిటిసి సుబ్బూరు బీరుమల్లయ్య, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మండల రైతు కోఆర్డినేటర్ కంచి మల్లయ్య, సర్పంచ్ గంటేపాక యాదగిరి, ఎంపీటీసీ కంచి లలిత, మండల నాయకులు కేశపట్నం రమేష్, అబ్బగాని వెంకట్ గౌడ్, జిలుగు సతీష్ పవన్, మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు, మండల పార్టీ ఉపాధ్యక్షులు మల్లెల నరేందర్, గ్రామశాఖ అధ్యక్షులు పాల మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఎంటర్ ప్రైజేస్ లక్కి డ్రా నిర్వాహకులు అరెస్టు





**వలిగొండ ప్రభాతవార్త:**

శ్రీ లక్ష్మినరసింహస్వామి ఎంటర్‌ప్రైజెస్ నిర్వాహకులు లక్కి స్కీం ఏర్పాటు చేశారు. మొత్తం 5999 మంది సభ్యత్వంతో రూ.499 చెల్లించుకుని ఆదివారం స్థానిక సాయిగణేష్ ఫంక్షన్ హాల్‌లో లక్కి డ్రా తీసేందుకు ఏర్పాటు చేయగా సమాచారం తెలుసుకున్న భువనగిరి ఎస్‌డిటీ పోలీసులు డ్రా స్థలానికి చేరుకొని నిర్వాహకులు కూచిమల్లు సుధాకర్, కూచిమల్ల నాగేష్, కూచిమల్ల భగవంత్‌లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి లక్కి డ్రా కాయిన్స్ 5999, బ్రోచర్, మొబైల్ ఫోన్స్ 3, రూ.1,23,800 నగదు, బిందెలు 2, బుక్స్ 4 స్వాధీనం చేసుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. స్కీం సభ్యులు తమ డబ్బులు ఇప్పించాలని డ్రా స్థలంలో, పోలీస్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగగా నిర్వాహకులు ఎవ్వరి డబ్బులు వారికి అప్పజెప్పడం జరుగుతుందని హామీ ఇవ్వడంతో సద్దుమనిగారు. ఈ సందర్భంగా ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్కీంలు నిర్వహించాలి తప్ప ఇల్లీగల్‌గా ఇలాంటి స్కీంలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో స్వావెంజర్లను నియమించాలి

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

ప్రభుత్వ పాఠశాలలో స్టావెంజర్లను నియమించాలని పాఠశాలలో విద్యార్థులు నమోదు శాతానికి పెంచుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని టిఎస్‌యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణరాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నల్లగొండ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటి సమావేశం అధ్యక్షులు ఎడ్ల సైదులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి ఎం. రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నమోదుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ కార్మికులను వెంటనే నియమించాలని కోరారు. పారిశుద్ధ కార్మికులు లేకపోవడం వల్ల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాఠశాలను పరిశుభ్రం చేస్తున్నారు. అదే విధంగా నల్లగొండ జిల్లాలో అక్రమ డిప్యూటేషన్ల పేరుతో ఉపాధ్యాయుల్లో హడావుడి ప్రారంభమైందని, ఉపాధ్యాయులు ఎక్కువ ఉండి విద్యార్థులు తక్కువగా ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై మొదట స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో, అతర్వాత మండలం, తర్వాత నియోజకవర్గంలో సర్దుబాటు చేయాలని లేకుంటే అక్రమంగా డిప్యూటేషన్ల వస్తే పెద్ద ఎత్తున పోరాటాలుచేసి అడ్డుకుంటాం అని హెచ్చరించారు. కావున వెంటనే ప్రభుత్వం బదిలీల మరియు ప్రమోషన్ల షెడ్యూలు విడుదల చేయాలని కోరారు. అనంతరం ఎవరెస్ట్ బెస్ క్యాంప్ అధిరోహించిన జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి జిల్లా కమిటి సమావేశంలో అభినందించడం జరిగింది. అదేవిధంగా కుటుంబ సంక్షేమనిధి జిల్లా కన్వీనర్‌గా గేర నర్సింహ ఏకగ్రీవంగా నియమించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్య దర్శి పెరుమాళ్ళ వెంకటేశం, ఉపాధ్యాక్షులు శ్రీనివాసచారి, అరుణ, రాష్ట్ర కమిటి సభ్యురాలు అరుణ, కోశాదికారి నర్రా శేఖర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు గేర నర్సింహ, శ్రీనివాస్‌రెడ్డి, ఏకుల శ్రీనివాసు, రమాదేవి, విజయలక్ష్మి, ప్రచురణల కమిటి కన్వీనర్ శ్యాం కుమార్, అకాడమిక్ కన్వీనర్ పడిగిపాటి నర్సింహ, ఆడిట్ కమిటి సభ్యులు పగిళ్ళ సైదులు, వివిధ మండలాల బాధ్యులు నాగయ్య, జైపాల్, రమణ, ప్రభాకర్, సతీష్, బిక్కుమల్ల రాములు, తదితరులు పాల్గొన్నారు




# పీపుల్స్ మార్చ్ పాదయాత్ర

## విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

నకిరేకల్, జూన్ 25 ప్రభాతవార్త :



సిఎల్‌పి నాయకుడు మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి పీపుల్స్ మార్చ్ పాదయాత్రను విజయవంతం చేశారన్నారు. ఈ సమావేశంలో గార్లపాటి రవీందర్‌రెడ్డి, కంపసాటి శ్రీనివాస్, గాజుల సుకన్యశ్రీనివాస్, యూసుఫ్, మజీద్, రాజశేఖర్, మహేష్, సతీష్, దేవిక, చాణిక్య, సురేష్, ప్రభు, సాయి, మధు, శ్రవణ్ తదితరులు ఉన్నారు.

# మోడీ సంక్షేమ పథకాలపై ఇంటింటి ప్రచారం

బీబీనగర్, జూన్ 25 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం జమీలాపేట, రాయరావుపేట, జియాపల్లి, బాగ్ దాయరా గ్రామాల్లో ఆదివారం ప్రధాన మోడీ 9 సం.రాల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులను ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సుర్కంటి జంగారెడ్డి, ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు సాయి కుమార్, శక్తి కేంద్ర ఇంచార్జీ సంగీతం సందీప్, బాలరాజు, ఆయా గ్రామాల బిజెపి నాయకులు వినోద్‌కుమార్, దర్శన్, మన్నె శ్యామ్, రాజేందర్, కోట శ్రీనివాస్, ఎరుకల శివ, బొర్ర వెంకటేశం, గడ్డం కృష్ణ, పన్నాల బాలనర్సింహా, నాగరాజు, రమేష్, నర్సింగ్, కృష్ణ, చంద్రమౌళి, శివ, సునిల్ తదితరులున్నారు.

# ఏళ్ళుగా నిలిచిపోయిన భీమా నిధులు

## -లబ్ధిదారులకు తప్పని నిరీక్షలు

## -యాదాద్రి జిల్లాలో నిలిచిన రూ.6.60 కోట్ల నిధులు

గుండాల, ప్రభాతవార్త :

జిల్లాలో రైతు భీమా పథకంలో నిధుల సమస్య వెంటాడుతుంది. ఫలితంగా జిల్లాలో సుమారు రూ.66.60 కోట్ల నిధులు చనిపోయిన బాధిత కుటుంబాలకు అందాల్సి ఉంది. వివరాల్లోకి వెళితే రైతు భీమాపథకంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 2022 -2023 సంవత్సరములో 1,19,612 మంది రైతులు అర్హులుగా గుర్తించి భీమా నమోదు చేయడం జరిగిందిన 14.08.1963 నుండి 14.08.2004 మధ్య కాలంలో పుట్టిన రైతులు ఈ పథకానికి అర్హులు. 2018 -2019, 2019 -2020 మరియు 2020 -2021, 2021 -2022, 2022 -2023 సంవత్సరములలో ఇప్పటి వరకు 2,961 మంది చనిపోయినట్లు వివరాలు నమోదు కాగా 2,829 మందికి ఒక్కొక్కరికి రూ.5లక్షల చొప్పున రూ.14,145లక్షలను వారి నామిని ఖాతాలో జమచేయడం జరిగింది. మిగిలిన రైతుల వివరాలు ఎల్‌ఐసీకి పంపించినట్లు వ్యవసాయ శాఖ అధికారులు రికార్డులు వెల్లడిస్తున్నాయి. 2018 సంవత్సరంలో 568 మంది చనిపోతే 563 మందికి 2,815 రైతు భీమా పరిహారం ఇవ్వగా మరో ఐదు రైతు కుటుంబాలకు రైతు భీమా పరిహారం అందాల్సి ఉంది. 2019 సంవత్సరంలో 563 మంది చనిపోతే 562 మందికి 2,810 రైతు భీమా పరిహారం ఇవ్వగా మరో రైతు కుటుంబానికి రైతు భీమా పరిహారం అందాల్సి ఉంది. 2020 సంవత్సరంలో 785 మంది చనిపోతే 782 మందికి 3910 రైతు భీమా పరిహారం ఇవ్వగా మరో ముగ్గురు రైతు కుటుంబాలకు రైతు భీమా పరిహారం అందాల్సి ఉంది. 2021 సంవత్సరంలో 598 మంది చనిపోతే 595 మందికి 2975 రైతు భామీ పరిహారం ఇవ్వగా మరో ఐదు రైతు కుటుంబాలకు రైతు భీమా పరిహారం అందాల్సి ఉంది. 2021 2022, 2022-2023 సంవత్సరంలో 2961 మంది చనిపోతే 2829 మందికి రైతు భామీ పరిహారం ఇవ్వగా మరో 132 రైతు కుటుంబాలకు రైతు భీమా పరిహారం అందాల్సి ఉంది. అలాగే గుండాల మండలంలో ఈ ఆర్థిక సంవత్సరంలో 15 మంది చనిపోతే ఏడుగురికి రూ.5లక్షల చొప్పున బాధిత కుటుంబాలకు రైతు భీమా పథకం కింద పరిహారం అందించగా మరో 8 మంది లబ్దిదారులకు రైతు భీమా పథకం కింద పరిహారం అందాల్సి ఉంది. బాధిత కుటుంబాలకు సకాలంలో పరిహారం అందించి ఆపన్నహస్తం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# కూలీ డబ్బులు చెల్లించాలని నిరసన

కొండమల్లేపల్లి, జూన్ 25 ప్రభాతవార్త

ఒరిసా ్ర రాష్ట్రానికి చెందిన సుమారు 20మంది ఇటుక బట్టీల వలస కార్మికులు తాము పనిచేసిన యజమాని తమకు రావాల్సిన కూలీ డబ్బులు చెల్లించడం లేదని తెలుపుతూ హైదరాబాద్-నాగార్జునసాగర్ జాతీయ రహదారిపై ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామం నుంచి గుమ్మడవెల్లి గ్రామానికి వెళ్లే రహదారిపై ఆంధ్రా ప్రాంతానికి చెందిన విజయరాఘవులు అనే వ్యక్తి ఇటుక బట్టీలను నిర్వహిస్తున్నారు. ఐతే ఇటుక బట్టీలలో పనిచేయడానికి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కూలీలను మధ్యవర్తి ద్వారా పిలిపించుకుని పనులు చేయిస్తున్నాడు. కూలీల ఒప్పంద గడువు ముగిసినప్పటికీ తమకు రావాల్సిన బకాయి డబ్బులు చెల్లించకపోవడంతో కూలీలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన చేపట్టారు. ఈవిషయాన్ని గమనించిన ఓ బాటసారి పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు వచ్చి ఇటుక బట్టీల యజమాని విజయరాఘవులు నుంచి రావల్సిన బకాయి డబ్బులు కూలీలకు ఇప్పించండంతో కూలీలు తమ రాష్ట్రానికి వెళ్లారు. ఐతే ఇటుక బట్టీల యజమాని తమకు విశ్రాంతి తీసుకోకుండా పనిచేయాలని హింసించేవాడని దీంతో పనిమానేసి తమ రాష్ట్రానికి వెళ్తున్నామని కూలీలు ఆరోపించారు. సంబంధిత



అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇటుక బట్టీల వ్యాపారులు తమ ఇష్టానుసారంగా బాల కార్మికులకు, బాలింతలకు, గర్భిణీలను పనిలో పెట్టుకుని పనిచేయించుకుంటున్నా పట్టించుకునేనాథుడే లేడు. బట్టీల వ్యాపారులు తమ ఇష్టం వచ్చినట్లు ఆడించే ఆట పాడించే పాట అన్న చందంగా వ్యవహరిస్తున్నారని తనఖీ చేసి సదరు బట్టీల నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి జూన్ 25 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**భువనగిరి ప్రభాతవార్త:**
వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో డాన్ టు డాస్క్ కార్యక్రమంలో భాగంగా వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. అయ్యప్ప దేవాలయమునకు మూడు బీరువాలు బహుకరించడం, ఇద్దరూ మహిళలకు చీరలు పంపిణీ, ముగ్గురు రైతులకు యూరియాను పంపిణీ చేసి నలుగురు రిటైర్డ్ మిలట్రీ వారిని ఘనంగా సన్మానించారు. ఐదుగురు నిరుపేదలకు నెల రోజుల పంట సామాగ్రిని ఇచ్చారు. కస్తూరిబా కళాశాలలో విద్యార్థులకు 20 పరుపులు, దిండులను అందజేశారు. రాయగిరి సహోదయ వృద్ధాశ్రమంలో వంగపెల్లిలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఇంటర్నేషన్ వైస్ ప్రెసిడెంట్ వెంకట పద్మజా నరసింహారావు, రీజినల్ చైర్మన్ రాయపూడి భవాని, జెడిసి మంచాల ప్రభాకర్, వాసవి క్లబ్



యాదాద్రిభువనగిరి అధ్యక్షులు తాటిపల్లి రవీందర్, క్లబ్ పీఎస్టీలు, సభ్యులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**భువనగిరి ప్రభాతవార్త:**
వాసవి క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో డాన్ టు డస్క్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామాంజనేయ దేవాలయం అనంతరం గ్రామానికి ఒక బీరువా బహూకరణ, మున్సిపల్ సఫాయి కార్మికులు చీరలు బహుకరణ, ఒక రైతుకు యూరియా బస్తాను, వాసవి క్లబ్ కమిటీ సభ్యులు అందజేశారు. ఒక నిరుపేద ఆర్యవైశ్య కుటుంబానికి ఒక నెల సరిపడు కిరాణా సరుకులను అందజేశారు. ట్రాఫిక్ సిఐ కట్కూరి శివశంకర్‌ను వాసవి క్లబ్ ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమానికి ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ వైస్ ప్రెసిడెంట్ వెంకట పద్మజ, గెస్ట్ ఆఫ్ ఆనర్‌గా నరసింహారావు, రీజినల్ చైర్మన్ రాయపూడి భవాని, మంచాల ప్రభాకర్, వాసవి క్లబ్ అధ్యక్షులు ఆకుల రమేస్, కోశాధికారి కటకం కృష్ణ, ప్రోగ్రాం కమిటీ చైర్మన్ పాలకుర్తి వేణుమాధవ్, మాజీ అధ్యక్షులు




చీకటిమల్ల రాములు, పసుపునురి మనోహర్, చందా మహేందర్, నూనె వెంకటేశ్వర్లు, మంచి కంటి రవి, నర్సింగ్‌రావు, బిజ్జాల రవి, శరత్, బచ్చు అశోక్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్‌లకు కౌశిక్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**
(ఆత్మకూరు (ఎం) పోలీసు స్టేషన్‌లో ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై ఆత్మకూరు ఎం మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జీఎస్ఆర్ టీవీ ఛానల్ కెమెరామెన్ అజయ్ ముదిరాజ్‌పై దాడి చేయడం, దూషించి మాట్లాడడం, ముదిరాజ్ సమాజాన్ని, ముదిరాజ్‌లను అవమానించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ముదిరాజ్ సమాజానికి కౌశిక్‌రెడ్డి భేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి స్థానిక పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ ముదిరాజ్ సంఘం చామకూరు నారాయణ, మండల అధ్యక్షుడు చవిటి రాములు, మత్స్యకార సంఘం ఆత్మకూరు(ఎం) పట్టణ అధ్యక్షుఏలు ఎద్దు వెంకటేశ్వర్లు, మొరిపిరాల బాలమల్లయ్య, రహీంఖాన్‌పేట కాల్వల నర్సింహా, పోతిరెడ్డిపల్లి ఎల్లబోయిన గోపాల్, పారుపల్లి దొతబోయిన యాదయ్య,



ముదిరాజ్ సంఘం నాయకులు తవిటి నర్సింహా, బెజ్జరబోయిన నరేష్, బండారి వంశీకృష్ణ, గూడపురి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కూడా డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడితే మరింత అభివృద్ధి జరుగుతుంది

**గుండాల, ప్రభాతవార్త :**
కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సరాలు అయిన సందర్భంగా మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా గడపగడపకు బిజేపీ కార్యక్రమంలో మండలంలోని మరిప డిగ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షు లు మరాఠీ బీరప్ప ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, బిజేపీ రాష్ట్ర



కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ .. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ రాష్ట్రంలో కూడా డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడితే మరింత అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మదన్‌మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగాపురం రమేష్, కార్యదర్శి నర్సింహా, శక్తి కేంద్ర ఇంచార్జ్ బుక్క చంద్రశేఖర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్లేపాక పద్మ, మండల పార్టీ నాయకులు సింగారం ప్రభాస్‌రాజ్, నర్రముల బాలకృష్ణ, కృష్ణ, బూత్ అధ్యక్షులు బోయిని శ్రీను, సామల ఉప్పలయ్య, గ్రామ పార్టీ నాయకులు జగన్, తాటి వెంకన్న, నరేష్, కుమార్, శోభన్, అనిల్, ఉదయ్, వినయ్, మల్లేష్, పార్టీ కార్యకర్తలు, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన ముదిరాజ్ సంఘాలు

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**



ముదిరాజ్ బిడ్డ రిపోర్టర్ అజయ్‌ను అసభ్య పదజాలంతో దూషిస్తూ, దాడి చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దిష్టి బొమ్మను తుర్కపల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ .. ముదిరాజ్ జాతిని దూషించిన పాడి కౌశిక్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని, లేదంటే రాష్ట్రంలోని ముదిరాజ్ బిడ్డలందరూ కలిసి నిరసనలు, ధర్నాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ముదిరాజన నాయకులు ధ్యానబోయిన సత్యానారాయణ,, కరుణాకర్, ఎడముల్ల అంజనేయులు, బోయిని పెద్దరాజు, బోయిని రవీందర్, బోయిని క్రాంతి, సంతోష్, కిరణ్, శశి, భాస్కర్ నితిన్, భారత్, కార్తీక్, ఎంర్ర నవీన్, ముదిరాజ్ యువత పాల్గొన్నారు.

## గగన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభం

**చండూరు,25జూన్, (ప్రభాతవార్త:**



చండూరులో గగన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందించాలని ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యానికి ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ, కౌన్సిలర్లు అన్నపరినత శేఖర్, కోడి వెంకన్న, కొండ్రెడ్డి యాదయ్య, గుంటి వెంకటేశం, బిజెపి నాయకులు దోటి వెంకటేష్ యాదవ్, ఐతరాజు మల్లేష్, బిఆర్ఎస్ నాయకులు, పున్న సైదులు, ఆర్ఎంపి డాక్టర్లు పాల్గొన్నారు.


## వల్లాల పాల సంఘం చైర్మెన్‌గా ఎర్ర శంభులింగారెడ్డి

**శాలిగౌరారం 25 ప్రభాతవార్త**



వల్లాల పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం(మదర్ డైరీ) చైర్మెన్‌గా గ్రామానికి చెందిన ఎర్ర శంభులింగారెడ్డి ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నికయ్యారు. వల్లాల గ్రామంలోని పాల ఉత్పత్తిదారుల సంఘం భవనంలో ఎన్నికలు నిర్వహించారు. డైరెక్టర్లుగా దొంగరి నాగరాజు(కాంగ్రెస్), జాల భిక్షం(కాంగ్రెస్), కంచర్ల సైదులు(బిఆర్ఎస్) సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు రాపోలు సుదర్శన్ హాజరై ఎన్నిక ధ్రువపత్రాన్ని ఎర్ర శంభులింగారెడ్డికి అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల నరేష్, జంగిలి మారయ్య, జోలం మహేష్, శంభురెడ్డి, ఎల్లంల ప్రమీల రమేష్, జాల సైదులు లక్ష్మి, ఆవుల పవిత్ర గంగయ్య, శ్రీకాంత్, జాల ఉపేందర్, రవి, రమేష్, కారింగుల సైదులు, చలమంద, రమేష్, నర్సింహా, మైల శేఖర్, శంకర్, అంబేద్కర్, దామోదర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**
కూరేళ్ళ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బండారి గోపి అనారోగ్యంతో మృతిచెందడంతో వారి కుటుంబాన్ని గ్రామసర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యావ్ పరామర్శించారు. అదేవిధంగా బండారి గోపి కుటుంబానికి భాషబోయిన ఉప్పలయ్య రూ. 5వేలు, కొమ్ము నరేష్ రూ. 2వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల నర్సింహా, మోతె యాదిరెడ్డి, కూరేళ్ల రమేష్, సుధాగాని మల్లేష్, కూరెళ్ల మణికుమార్, అచ్చుంతల భిక్షం, భాషబోయిన యధమల్లు, బోయిని సత్తమ్మ, దొంతరబోయిన పెద్దలు దండు వెంకటేష్, కూరెళ్ళ నర్సింహా, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మైక్ సెట్ అందజేత

తిరుమలగిరి 25 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని వినాయకుడి గుడిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.25 వేల విలువ గల మైక్, కార్డ్‌లెస్ మౌత్, ఆంప్లిఫైర్ మొత్తం సెట్‌ను ఆదివారం అందజేశారు. హనుమాన్ భక్తులు, గుడికి వచ్చే ప్రజల సౌకర్యార్థం దాత సోమ కుబేరుడు-లక్ష్మి పెళ్లిరోజు సందర్భంగా అందించిన మైక్‌సెట్‌ను గుడి పూజారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్, కార్యదర్శి అయిత శ్రీనివాస్, ట్రెజరర్ డాక్టర్ సురేష్‌కుమార్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, గణేష్, లక్ష్మణ్, నర్సయ్య, సూర్యం, రాంబాబు, అఖిల్, భజన భక్తులు, కిరాణా అసోషియేషన్ అధ్యక్షులు గుండా భాస్కర్, అసోషియేషన్ సభ్యులు, ఆలయ పూజారి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

తిరుమలగిరి 25 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాలిటీలోని 12వ వార్డులో బూత్ నెంబర్ 32 బిజెపి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బూత్ అధ్యక్షులు బీరం లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మూల వెంకటరెడ్డి, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, జాతీయ రహదారులు, కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి వచ్చిన నిధులపై అభివృద్ధి గురించి ఇంటింటి ప్రచారంలో వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దీనదయాళ్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, కొండ సోమయ్య, ఈదూనూరి సుభాష్‌రెడ్డి, శ్రీనివాస్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలి

జాజిరెడ్డిగూడెం 25 ప్రభాతవార్త



ఈ నెల 27న తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగే తుంగతుర్తి ప్రగతి నివేదన సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ కోరారు. ఆదివారం జాజిరెడ్డిగూడెంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తుంగతుర్తి అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రగతి నివేదన సభకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పురపాలక శాఖ మంత్రి కెటిఆర్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. ఈ సభకు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంభం ఉషారాణి నాగరాజు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి, వనితా క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో డాన్ టు డస్క్ కార్యక్రమం

తుంగతుర్తి 25 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో వాసవి, వనిత క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ఆదివారం డాన్ టు డస్క్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గ్రామపంచాయతీ కార్మికులకు దుస్తులను, వ్యవసాయ కార్మికులకు పనిముట్లు, బీద వైశ్యునికి ఒక నెలసరి సరుకులు అందించారు. ఆర్మీ జవాన్లకు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు పసునూరులో గల మోడల్ స్కూల్‌కు సిమెంట్ బెంచీలు బహుకరించారు. సేవే పరమావధిగా వాసవి వనిత క్లబ్ పని చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధికారులు మెడిశెట్టి రామకృష్ణ, ఉప్పల వెంకటరమణ, కలకోటి లక్ష్మయ్య, గుండా శ్రీధర్, వాసవి డైమండ్ క్లబ్ అధ్యక్షులు బండారు వినయ్, వనిత గోల్డెన్ బోర్స్ అధ్యక్షురాలు బండారు వీణ, తల్లాడ శ్రీను, బండారు దయాకర్, ఒరుగంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## రైతు బంధు ధరఖాస్తుల ఆహ్వానం

శాలిగౌరారం 25 ప్రభాతవార్త

నూతనంగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన రైతులు రైతు బంధు పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని సౌమ్య శృతి కోరారు. ఇప్పటి వరకు కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన రైతులందరు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని చెప్పారు. అలాగే ఈ నెల 28 వరకు పాస్ పుస్తకాలు పొందిన దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె సూచించారు. పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంకు ఖాతా, ఆధార్ జిరాక్స్ ప్రతులను రైతు వేదికల్లో ఏఈఓలకు అందజేయాలని కోరారు.

## తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఆకారపు రమేష్

తుంగతుర్తి 25 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఆకారపు రమేష్ ఎన్నికయ్యారు. ఈయన మండల పరిధిలోని బండరామారం గ్రామానికి చెందిన కీ.శే.మాజీ రాజ్యసభ సభ్యుడు ఆకారం సుదర్శన్ కుమారుడు. ఈ మేరకు ఆయనకు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ఆదివారం నియామకపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నియోజకవర్గ ఇన్‌చార్జి బాధ్యతలు ఇచ్చిన పార్టీ అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలుపుతూ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.

# మొరుపోజు లక్ష్మీపతి మృతి బాధాకరం

## సర్పంచ్ జితేందర్‌రెడ్డి

చింతపల్లి,25జూన్,(ప్రభాతవార్త):

మొరుపోజు పెద్ద లక్ష్మీపతి మృతి బాధాకరం అని,వారి కుటుంబ సభ్యులకు తీరని లోటని తీదేడు సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి అన్నారు.చింతపల్లి మండలం తిదేడు గ్రామానికి చెందిన పెద్ద లక్ష్మీపతి ఆకస్మాత్తుగా మృతి చెందడంతో ఆయన మృతదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన ముద్ర పాండురంగారావు మృతుడి భార్య యాదమ్మకు 10వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు దాసరి శ్రీనివాస్‌యాదవ్, రావు వెంకట నర్సింహారావు, శివర్ల అంజయ్య, కాయితి శ్రీనివాస్‌రెడ్డి, గునమోని శ్రీనివాస్‌ముదిరాజ్, ఐతమోని వెంకటయ్య,గునమోని అంజయ్య,నందె భిక్షపతి,రామనాథం, విశ్వనాధం, చంద్రయ్య, మొరుపోజు పరిపూర్ణచారి,మధుసూదన్, శ్రీరాములు,



సోనగంటి కృష్ణమాచారి, శంకర్‌యాదవ్, లింగయ్య, మారయ్య, శ్రీను, తదితరులు ఉన్నారు.

## ఈ నెల 29న కెటిఆర్ బహిరంగ సభ : తాటికొండ సీతయ్య

తుంగతుర్తి 25 ప్రభాతవార్త



ఈ నెల 29న తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో జరిగే తుంగతుర్తి ప్రగతి నివేదన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. ఈ నెల 27న జరిగే సభ అనివార్య కారణాల వల్ల ఈ నెల 29కి వాయిదా పడినట్లు తెలిపారు. తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కెటిఆర్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

# గురుకుల పాఠశాల భవనానికై స్థల పరిశీలన

చండూరు రూరల్,25జూన్, (ప్రభాతవార్త):

మునుగోడు నియోజకవర్గంలోని చండూరు మండలం దోనిపాముల గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలె వెనుకబడిన తరగతుల బాలికల గురుకుల పాఠశాల పక్కా భవనం నిర్మాణం కోసం దోనిపాముల వద్ద ఉన్న ప్రభుత్వ భూమిని స్థానిక శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే స్వంత భవన నిర్మాణంకోసం స్థల నిర్ధారణచేసి ప్రభుత్వంనుండి నిధులు మంజూరుచేసి త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తిరందాసు నర్మద,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న,కోడి వెంకన్న, దాసరి స్వామి, పర్సబోయిన పాండు, భూతరాజు దశరథ, గాజులబోయిన చంద్రయ్య, జాల వెంకన్న, చొప్పరి దశరథ, చొప్పరి వెంకన్న, పున్న సైదులు, మర్ల శంకర్, చొప్పరి నరసింహ, గొల్లూరి యాదగిరి, కాటంరవి, తదితరులు ఉన్నారు.



## పేద కుటుంబానికి అండగా ఆమనగల్లు యువకులు

వేములపల్లి, జూన్ 25 ప్రభాతవార్త

ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి అందరి మన్ననలు పొందుతున్నారు ఆమనగల్లు జనంకోసం మనం గ్రూప్ సభ్యులు. వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బ్రహ్మాచారి ఆర్థిక పరిస్థితి బాగాలేక ఇబ్బందులు పడుతుండగా గ్రామానికి చెందిన జనంకోసం మనం గ్రూప్‌సభ్యులు బ్రహ్మాచారి కుటుంబానికి అవసరమైన నిత్యవసర సరుకులను అందించి అండగా నిలిచారు. ఈకార్యక్రమంలో జనంకోసం మనం గ్రూప్ సభ్యులు ముండ్ల కళ్యాణ్ యాదవ్, మద్దెబోయిన రామకృష్ణ, పేర్ల గోపి, మద్దెబోయిన లింగరాజు, ముండ్ల లింగరాజు యాదవ్, మద్దెబోయిన శ్రీనివాస్, మున్న మహేష్, బోల్క నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పీపుల్ మార్చ్ పాదయాత్రకు బారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



పెన్‌పహాడ్, జూన్ 25, ప్రభాతవార్త:

కాంగ్రెస్ సీఎల్పీ నేత బట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సూర్యాపేట నియోజకవర్గం ఆదివారం చేరుకున్న సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్ముల సురేష్‌రావు ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు బారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా సురేష్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ పాలనలో పేదలకు న్యాయం జరగడం లేదని గ్రహించిన గ్రామాల్లోని ప్రజలు రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం బారీ ఎత్తున తరలి వస్తున్నారని వచ్చే ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గం నుండి మాజీ మంత్రి, టీపీసీసీ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు రామిరెడ్డి దామోదర్‌రెడ్డి అధిక మెజార్టీతో గెలుపొందడం ఖాయమని తెలిపారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గార్లపాటి వెంకటరెడ్డి, శనగాని రాంబాబు, ఒగ్గు రవి కత్తి రవీందర్, ఒగ్గు సైదులు, దరావత్ రవీందర్ నాయక్, మామిడి చంద్రం శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏఎస్ఐకి ఘనసన్మానం



పెన్‌పహాడ్, జూన్ 25, ప్రభాతవార్త:

పోలీస్ స్టేషన్‌లో జందార్‌గా విధులు నిర్వహిస్తున్న సంపత్ శ్రీనివాస్‌లుకు ఏఎస్ఐగా ప్రమోషన్ వచ్చిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాదిగ ఉద్యోగులు సంఘం కోశాదికారి చింతజాన్ విల్సన్ ఆధ్వర్యంలో సంపత్ శ్రీరాములను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాయితీగా విదులు నిర్వహించి ప్రజల మనలను పొంది భవిష్యత్తులో ఉన్నత పదవులు స్వీకరించాలని ఆక్షాంక్షించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటరత్నం మాదిగ, ఉద్యమం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బరపాటి ప్రభాకర్ దళిత, బహుజన శ్రామిక యూనియన్ జిల్లా అద్యక్షులు బచ్చలకూరి జానయ్య, మాతంగి వెంకన్న, నెమ్మాది నర్సయ్య, హోప్ స్వచ్ఛంద సేవా సమితి పౌండర్ చైర్మన్ దైద వెంకన్న, సోషల్ వర్కర్ మాతంగి వెంకన్న, మామిడి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సిల్వర్ జూబ్లీ రాష్ట్ర స్థాయి సమావేశాలను జయప్రదం చేయాలి



పెన్‌పహాడ్, జూన్ 25, ప్రభాతవార్త:

ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర స్థాయి సిల్వర్ జూబ్లీ వేడుకల సమావేశాలను నేడు సూర్యాపేట జిల్లాలోని ఆర్‌ఆర్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తుండగా ఈ సమావేశాలను జయప్రదం చేయాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అద్యక్షులు బూక్య కోటియా నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయితీలుగా కొనసాగుతున్న తండాలను రెవిన్యూ గ్రామాలుగా గుర్తించాలని గిరిజన బాల బాలికలను కేజీ నుండి పీజీ వరకు ప్రైవేట్ విద్యాసంస్థలో ఉచిత విద్యను అందించాలని కేంద్ర ప్రభుత్వం గిరిజలను 7.5 శాతం ఉన్న రిజర్వేషన్‌ను 14.5 శాతంగా పెంచాలని పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయితీ బిల్లులను వెంటనే విడుదల చేయాలని గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములను వారికే పట్టాలను అందించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సమావేశాలకు రాష్ట్ర స్థాయి అద్యక్ష కార్యదర్శులు నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దరావత్ బిక్షం నాయక్, రమేష్ నాయక్, రవిలాల్ నాయక్, రాజా నాయక్, హూన్సే న్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# బస్టాండ్ సమీపంలోని సతీష్ నగర్‌లో ఏకకాలంలో దాడులు

**32 మంది అనుమానితులు,**


**24 ద్విచక్ర వాహనాలు, 20 సెల్‌ఫోన్‌లు స్వాధీనం**



ప్రభాతవార్త ప్రతినిధి,

నల్లగొండ: నల్లగొండ పట్టణంలో ఆదివారం తెల్లవారుజామున జిల్లా ఎస్పి అపూర్వరావు ఆదేశాల మేరకు డిఎస్పి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో కార్డన్ నిర్వహించారు. బస్టాండ్ సమీపంలోని సతీష్ నగర్‌లో పోలీస్ అధికారులు తమ సిబ్బందితో కలిసి ఏకకాలంలో దాడులు నిర్వహించారు. గతంలో దొంగతనాలు చేసిన ఒక దొంగ, 32 మంది అనుమానితులను, అనుమతి పత్రాలు లేని 24 ద్విచక్ర వాహనాలు, 20 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో టూటౌన్, వన్‌టౌన్, మహిళా పోలీస్‌స్టేషన్ సి8:12 శిలీ 6/25/20236ఐలు పిఎస్డీ ప్రసాద్, గోపి, ఆదిరెడ్డి, ఎస్సైలు ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, కంచర్ల భాస్కర్‌రెడ్డి, సంపత్, సైదులు, సందీప్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# డిస్క్ బెంచ్‌లు అందించిన్న సీట్ కాజ్ సంస్థ



బొమ్మలరామారం, ప్రభాతవార్త :

మండలంలోని తిమ్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆదివారం స్ట్రీట్ కాజ్ సంస్థ ప్రతినిధులు సెంట్ అన్స్ కాలేజీ మెహిదీపట్నం, సీమర్ ఇంజనీరింగ్ కాలేజీ మేడ్చల్ వారు 60 డెస్క్ బెంచీలు, 1000 లీటర్‌ల మంచినీటి ట్యాంకు మొదలగు వస్తువులను విరాళంగా అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ .. విద్యార్థులు మంచి విద్యను అభ్యసించాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని డెస్క్ బెంచీలను అందించినట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రిషిక్ స్పూర్తి, శ్రావణి, రిషికేష్, సోహెల్, హిమజలతో పాటు 15 మంది సభ్యులు, గ్రామపెద్దలు పెల్ల కృష్ణగౌడ్‌పాఠశాల చైర్మన్ శ్రీనివాస్‌నాయక్, తాడూరి రాజు, ఉపాధ్యాయులు శ్రీహరి అయ్యంగార్, సంధ్య, నియంత తదితరులు పాల్గొన్నారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కేతేపల్లి, జూన్ 25, ప్రభాతవార్త:

కేతేపల్లి మండలం కొర్లపహాడ్‌లోని సందీప్ దాబాలో కొర్లపహాడ్ గ్రామానికి చెందిన చిర్ర యాదయ్య మాజీ ఎంపిటిసి మనవరాలి నూతన పట్టువస్త్రాలంకరణ జరగగా అట్టి కార్యక్రమంలో పాల్గొని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చిన్నారునలు ఆశీర్వదించారు.

# జూలై 3వ తేదీన హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో అడ్మిషను

వలిగొండ ప్రభాతవార్త:

2023–24 విద్యా సంవత్సరానికి హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో అడ్మిషన్లు పొందుటకు మండల స్థాయి సెలక్షన్ జూలై 3న వలిగొండ మండల హెడ్ క్వార్టర్‌లో గల జెడ్పిహెచ్ఎస్ ఎస్‌వి వలిగొండ నందు సెలక్షన్స్ నిర్వహించబడునునని మండల విద్యాశాఖాధికారి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 4, 5 తరగతుల బాల, బాలికలు సెలక్షన్స్ జరుపబడునని, మొత్తం తొమ్మిది అంశాలలో స్పోర్ట్స్ టెస్టు నిర్వహింపబడునని, ఇందుకు హాజరు కాబోయే విద్యార్థులు డేట్ ఆఫ్ బర్త్ ప్రూఫ్ కొరకు బర్త్ సర్టిఫికేట్ లేదా బోనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రెండు ఫోటోలను తీసుకుని వలిగొండ మండల ఇంచార్జి చండీదాస్ పీఈటీ 9948640071 నెంర్‌కు సంప్రదించగలరని మండల విద్యాధికారి సూచించారు.

# బిఎస్పీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

దేవరకొండ,25జూన్, ప్రభాతవార్త:



బిఎస్పీ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు గ్రామగ్రామాన తిరిగి కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటేశ్ చౌహాన్ ,నల్లగొండ జిల్లా అధ్యక్షులు పూదరి సైదులు,రాష్ట్ర నాయకులు దయాకర్ మౌర్య,అంబేద్కర్ అన్నారు.ఆదివారం పట్టణంలోని స్పోర్ట్స్ అసోసియేషన్ భవనంలో అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు రమావత్ రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడారు.ప్రజల పక్షాన పోరాడుతున్న ఏకైక పార్టీ బహుజన పార్టీ అని అన్నారు. టిఆర్ఎస్ అరాచకాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయని,ఆ ప్రభుత్వాన్ని గద్దె దించి బహుజన రాజ్యాన్ని సాధించుకోవాలన్నారు. అనంతరం కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి జనార్ధన్‌గౌడ్, ఎర్ర కృష్ణ, బాసేఫ్, రాజారావు, కొండ లలిత, బర్రె సహాని, బాలునాయక్, తరుణ్‌చారి, మొగులయ్య, శ్రీకాంత్, ఆంజనేయులు,మంగునాయక్, ఎర్ర యాదయ్య, మాతంగి జాన్, బాలు, సైదులు, కృష్ణ, వంశీనాయక్, నల్ల శ్రీకాంత్, రాజానాయక్, నగేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జిగా యాతాకుల అంజయ్య నియామకం

నకిరేకల్, జూన్ 25 ప్రభాతవార్త :

టిడిపి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జిగా రెండవసారి యాతాకుల అంజయ్య నియామకం అయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు



కాసాని జ్ఞానేశ్వర్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నట్లు ఆదివారం ఆయన తెలిపారు. ఈ సందర్భంగా యాతాకుల అంజయ్య మాట్లాడుతూ టిడిపి బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ ఆదేశిస్తే పోటికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. తనను నియమించిన టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి అయిలయ్య, భువనగిరి పార్లమెంట్ కమిటి అధ్యక్షుడు కుందారపు కృష్ణాచారిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీని బొందపెట్టడమే కాంగ్రెస్ లక్ష్యం

**-కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ రద్దుచేస్తాం**

**-గంగిపల్లిలో 200మంది కాంగ్రెస్‌లో చేరిక**

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కవ్వంపల్లి**

మానకొండూర్, ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం పదేళ్ళుగా ప్రజలను మోసంచేస్తూ పాలక కొనసాగిస్తున్న బిఆర్ఎస్ పార్టీని బొందపెట్టడమే కాంగ్రెస్ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గంగిపల్లి గ్రామంలో సొసైటీ డైరెక్టర్ వాల అంజిత్‌రావుతో పాటు బిఆర్ఎస్, బీజేపీ పార్టీల కార్యకర్తలు, నాయకులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో చేరారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, రవీంద్రచారి ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్లతో కోలాటాలతో ఘనస్వాగతం పలికారు. అయ్యప్ప ఫంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పలు పార్టీలో నుండి కాంగ్రెస్ పార్టీలో విచ్చేసిన వాల అంజిత్‌రావుతో పాటు పలువురికి డాక్టర్ కవ్వంపల్లి పార్టీ కండువ కప్పి స్వాగతించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నీళ్ళు, నిధులు నియామకం పేరుతో ప్రజలకు మాయమాటలు చెప్పి పబ్బం గడుపుతునన్నాడని ఆరోపించారు. తెలంగాణ వచ్చి పదేళ్లు గడుస్తున్న యువతకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించిన దాఖాలాలు లేవని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో దోపిడి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కేసీఆర్ కుటుంబం, బిఆర్ఎస్ నేతలు ఎంతో అభివృద్ధి చెందారన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు, పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వమే ప్రోత్సహిస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో, ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు లేక నాణ్యమైన విద్య, వైద్యం అందక పేద ప్రజలు రోడ్డున పడుతున్నారని తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గంలో రోడ్లు మరమ్మత్తులు నోచుకోక ప్రజలు ఇబ్బంది పడుతున్న ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదని ఆరోపించారు. మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆట పాట అమ్మాయిలతో జల్సాలు చేయడమే తప్ప అభివృద్ధి చేయడం చేతకాదన్నారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు నియేజకవర్గ ప్రజలు రెండుసార్లు ఓట్లేసి గెలిపిస్తే ప్రజల సమస్యలను పట్టించుకోని చేతకాని దద్దమ్మ అని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపల్లెల్లో బెల్టు. వైన్స్ షాపులకు ప్రోత్సహిస్తుందన్నారు. 3మాసాలలో ఎన్నికలు రాబోతున్నాయని కేసీఆర్ ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను





ఓడించి ఇంటికి పంపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదప్రజల అభివృద్ధి కోసం అసైన్డ్ భూములను పంపిణీ చేశామన్నారు. 60ఏళ్ల కాంగ్రెస్ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్ రద్దు చేస్తామని నిరుద్యోగులకు లక్షలాది ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చుకుంటామని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ గెలిస్తేనే ముఖ్యమంత్రి కేసీఆర్, బిఆర్ఎస్ నేతల అహంకారం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ అనురాధ, మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి, ఎంపీటీసీ చలిగంటి సంపత్, గట్టు రజితశ్రీధర్, రామిడి తిరుమల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, గసికంటి సంపత్, మర్రి ఓదెలు, ముక్కెర సతీష్, మహిళ మండల అధ్యక్షురాలు దేవేంద్ర, మండల నాయకులు ఎడ్ల శ్రీధర్, అపరాజు శ్రీనివాస్, చారి, కొండ్ర సురేష్, తాళ్లపల్లి సంపత్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం...

తిమ్మాపూర్:

బిఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన జర్నలిస్టును నిర్బందించి, ముదిరాజ్ కులాన్ని తీవ్ర అసభ్య పదజాలంతో ధూషించడాన్ని వ్యతిరేకిస్తూ ముదిరాజ్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో మండలంలోని పోరండ్ల గ్రామంలో పాడి కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముదిరాజ్‌కులస్తులకు వెంటనే క్షేమాపన చెప్పాలని డిమాండ్ చేశారు.

# దంత సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ప్రముఖ దంత వైద్యురాలు సృజన సూచన**

జగిత్యాల,ప్రభాతవార్త :



దంత సమస్యల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అప్పుడే రోగాలు దరిచేరవని జగిత్యాలకు చెందిన ప్రముఖ దంత వైద్యురాలు సిహెచ్ సృజన సూచించారు. ఆదివారం జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో జగిత్యాలకు చెందిన డా. సృజన దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. పేషంట్‌లను చూసి వారికి మందులనూ డాక్టర్ సృజన ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. సృజన మాట్లాడుతూ దంత సమస్యలను నిర్లక్ష్యం చేయరాదని, ప్రతి ఆరు నెలలకోసారి దంత వైద్యులను సంప్రదించి పరీక్షించుకోవాలని సూచించారు. గతంలో ఇంట్లో శుచి, రుచికరమైన మంచి పోషకాలతో కూడిన ఆహారాన్ని వండేవారని దాంతో ఆరోగ్యకరమైన భోజనం తానేవారమని ఆమె గుర్తు చేశారు. ప్రస్తుత యాంత్రిక జీవన విధానం వల్లఇంట్లో కాకుండా ఎక్కువ శాతం బయటి మసాలాలతో కూడిన ఆహారం తింటున్నారని, దానివల్ల నోటి, దంత సమస్యలు తలెత్తే ప్రమాదముందని, చిరు తిగుళ్లకు దూరంగా ఉండాలని డా. సృజన ప్రజలకు సూచించారు. నోటి ఆరోగ్యగమే మహాభాగ్యమని, దంత సమస్యలను ఆలస్యం చేయకుండా దంత వైద్యులను సంప్రదిస్తే అనేక రకాలైన వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. తమ వద్దకు వస్తే అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందిస్తామని తెలిపారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్ జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలో ఆదివారం రాజీవ్‌నగర్ కాలనీలో మాలసంఘం ప్రహారీగోడ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుడా చైర్మన్ జివి. రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ నిధులద్వారా 5లక్షల రూపాయలతో ప్రహారీగోడ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, ఎంపీపీ ముద్దసాని సులోచనశ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు ఉండింటి సులోచనశ్యామన్, పిట్టల కవితమధు, వార్డు



సభ్యులు దుబ్బసి అవినాష్, మాలసంఘం అధ్యక్షుడు ఉండింటి అశోక్, ప్రధాన కార్యదర్శి ఉండింటి ఆంజనేయులు, సంఘం సభ్యులు ఇస్కుల్ల ఆంజనేయులు, వేల్పుల రవి పాల్గొన్నారు.

# దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా ప్రమాదం..

**ఆగిఉన్న ట్రాక్టర్‌ను ఢీ కొన్న తుపాన్ వాహనం..**

తిమ్మాపూర్:ప్రభాతవార్త :





కాలేశ్వరం దైవ దర్శనానికి వెళ్లి తిరిగి హైదరాబాద్ వెళుతున్న 15 మంది ఉన్న తుపాన్ వాహనం డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్త గా నడుపుతూ తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామ శివారులో ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొట్టింది .ఎల్ యం డి ఎస్సై ప్రమోద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఈ ఘటనలో డ్రైవర్ కంచర్ల రవితో సహ తుఫాన్‌లో ప్రయానిస్తున్న సోమయ్య లక్ష్మీ, భాగ్యమ్మ, సత్యనారాయణ ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వీరిని అంబులెన్స్‌లో చికిత్స కొసం కరీంనగర్ హస్పిటల్‌కి తరలించి ట్రాపిక్ అంతరాయం లేకుండా చేశారు. ప్రమాద సంఘటనపై ఎల్ యం డి ఎస్సై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎంపివిడో మల్లారెడ్డి మృతి తీరని లోటు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ ఎంపిడివో కరివేదా మల్లారెడ్డి మృతి పంచాయతీ రాజ్ శాఖకు తీరనిలోటని జగిత్యాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అన్నారు. సీనియర్ జర్నలిస్టు భీర్‌పూర్ ఎంపిడివో కరివేద మల్లారెడ్డి వడదెబ్బ తగిలి కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రెండు రోజుల క్రితం మరణించారు. మల్లారెడ్డి చిన్న కుమారుడు విదేశాల్లో ఉన్నందున మల్లారెడ్డి అంత్యక్రియలు ఆదివారం నిర్వహించారు. సీపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, జగిత్యాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంత, జగిత్యాల అదనపు కలెక్టర్ మంద మకరంద్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బోయిని అశోక్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేష్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డిలు మల్లారెడ్డి భౌతికయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత, అదనపు కలెక్టర్ మకరంద్, మాజీ ఎమ్మెల్యే వెంకట్‌రెడ్డిలు కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలిపారు. ఎంపిడివో మల్లారెడ్డి జ్ఞాపకాలను సిపిఐ నేత చాడ వెంకట్‌రెడ్డి గుర్తు చేసుకుంటూ ఆయన మృతి హుస్నాబాద్ ప్రాంతానికి తీరనిలోటని అన్నారు. మల్లారెడ్డి మృతి పాత్రికేయ రంగానికి



తీరనిలోటుజగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి

ఎంపిడివో కరివేద మల్లారెడ్డి మృతి పంచాయతీ రాజ్‌శాఖలోనే కాకుండా పాత్రికేయ రంగంలోనూ సేవలందించారని ఆయన మృతి పాత్రికేయ రంగానికి తీరనిలోటని జగిత్యాల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ ప్రాంతానికి చెందిన మల్లారెడ్డి 1985 నుండి కొన్ని సంవత్సరాల పాటు ఉదయం, ఆంధ్రప్రభ దినపత్రికల్లో పాత్రికేయుడిగా పనిచేసిన మల్లారెడ్డి ఆదర్శంగా నిలిచాడని కొనియాడారు. బీర్‌పూర్ ఎంపిడివోగా పనిచేస్తున్న మల్లారెడ్డి ఆ పదవికే వన్నె తెచ్చారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మల్లారెడ్డి మృతిపట్ల కిషన్‌రెడ్డితో పాటు పాత్రికేయులు గుండేటి రాజు, తిరునగరి శ్రీనివాస్‌లు సంతాపం ప్రకటించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే పీపుల్స్ మార్చ్ పాదయాత్ర

## జిల్లాలో బిఆర్ఎస్ హయాంలో ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మించలేదు

## పాదయాత్రలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క

ప్రభాతవార్త, సూర్యాపేట

ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఆదివారం సూర్యాపేట పట్టణంలోని కృష్ణా టాకీస్, శంకర్ విలాస్ మీదుగా కొనసాగింది. అశేష జనవాహిని నడుమ భట్టి యాత్రను చేపట్టారు. మహిళలు, పార్టీ శ్రేణులు, యువత పెద్ద ఎత్తున పాదయాత్రకు తరలివచ్చి స్వాగతం పలికారు. భారీ ఊరేగింపు నిర్వహించారు. బోనాలు, కోలాటాలతో చేపట్టిన పాదయాత్ర ఎంతగానో ఆకర్షించింది. పార్టీ శ్రేణుల నినాదాలతో పాదయాత్ర ప్రాంతమంతా మారుమోగింది. కార్యకర్తల్లో జోష్‌ను నింపింది. గడప గడపకు తాకుతూ ప్రతి గుండెను పలుకరిస్తూ పాదయాత్ర ముందుకు సాగింది. పట్టంలో పండుగ వాతావరణం నెలకొంది. పేదల బతుకుల్లో మార్పుకై విక్రమార్కుని బాటలో పయనిద్దామని కార్యకర్తలు నినాదాలుచేశారు. మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జన సమీకరణ చేశారు. అదే విధంగా టిపిసిసి కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి నాయకత్వంలో కూడా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి యాత్రలో పాల్గొన్నారు. పార్టీ శ్రేణులు ఊహించిన దాని కంటే ఎక్కువ సంఖ్యలో జనం తరలిరావడం నాయకులు, కేడర్‌లో నూతనోత్సాహాన్ని నింపింది. భట్టి విక్రమార్క జనంతో మమేకమవుతూ సమస్యలు తెలుసుకుంటూ ముందుకు కదిలారు. సాధ్యమైనంత తొందరలో జనం కష్టాలు తీరుతాయని ఆయన అభయమిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన కార్నర్ మీటింగ్‌లో భట్టి విక్రమార్క మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జిల్లాలో కొత్తగా ఒక్క ప్రాజెక్టు అయినా నిర్మించారా అని ప్రశ్నించారు. ప్రాజెక్టులపై అనుమానాలుంటే అధికార పార్టీ నాయకులు తనతో మాట్లాడవచ్చున్నారు. విద్యుత్ ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. పార్టీ కేడర్ ఐక్యంగా పనిచేసి రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో పడేయాలన్నారు.





ప్రజలను మభ్యపెడుతూ ఎంతో కాలం పరిపాలన సాగించలేరన్నారు. కనీసం మూసీ ప్రాజెక్టులో పూడిక తీయలేకపోయారన్నారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారన్నారు. బంగారు తెలంగాణ ఏర్పాటు సంగతి పక్కన పెడితే ముఖ్యమంత్రి కెసిఆర్, అధికార పార్టీ నాయకుల కుటుంబాలే బంగారమయ్యాయన్నారు. ఏ లక్ష్యాలతో తెలంగాణను ఏర్పాటు చేసుకున్నామో సదరు లక్ష్యాలన్నీ నీరుగారాయన్నారు. నేటికీ నిరుద్యోగ సమస్య తీరలేదన్నారు. ఎంతో మంది అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నేటికీ అందలేదన్నారు. నయా గడీ సంస్కృతిని రాష్ట్రంలో బిఆర్ఎస్ నాయకులు తీసుకువచ్చారన్నారు. కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల్లో మౌళిక వసతులు కల్పించామని గ్రామాలకు రహదారులు నిర్మించామన్నారు. ఇంటికొక ఉద్యోగం ఇస్తామని కెసిఆర్ ఇచ్చిన హామీ నేటికీ అమలు జరగలేదన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, కాంగ్రెస్ నాయకులు శ్రీను, యల్లయ్య, వెంకన్న, బుచ్చిరాములు, నల్లగొండ పార్లమెంట్ ఇంచార్జి నిరంజన్, పీపుల్స్ మార్చ్ కన్వీనర్ అబ్దుల్లా, అధికార ప్రతినిధులు జ్ఞానసుందర్, వెంకన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు జీవిత భీమా బాండ్స్ పంపిణీ

కేతేపల్లి, జూన్ 25, ప్రభాతవార్త :



కొర్లపహాడ్ గ్రామం నందు చేనేత కార్మికులకు 5లక్షల జీవిత భీమా బాండ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నకిరేకల్ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ కొండేటి సైదిరెడ్డి ఉప సర్పంచ్ చిలుకూరి అంజయ్య గ్రామశాఖ అధ్యక్షులు అనుముల సత్యనారాయణ, చేనేత కార్మికులు పాల్గొన్నారు. మీరు బీమ ఇచ్చిన సిఎం కెసిఆర్‌కి కెటిఆర్‌కి స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకి రుణపడి ఉంటామని కార్మికులు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక చేనేత కార్మికులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ కింద పడి యువకుడు మృతి

పాలకవీడు, జూన్ 25 ప్రభాతవార్త



ట్రాక్టర్ టైరు కింద పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని జాన్‌పహాడ్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్ఐ లింగయ్య తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం కీతవారిగూడెంకు చెందిన తవిడబోయిన శ్రీరామ్(20) తన మేనమామ ట్రాక్టర్ తీసుకుని తన మేనమామ ఖాతాదారుడైన ఉబ్బేపల్లి సైదులు వ్యవసాయ భూమిలో ట్రాక్టర్‌తో దున్నుతుండగా శ్రీరామ్‌కు ఫిట్స్ రావడంతో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ వెనుక టైర్ కింద పడడంతో ట్రాక్టర్ అతడిపై నుండి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందారు. శ్రీరామ్ తాతయ్య పిట్టల చిన్న సైదయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లింగయ్య తెలిపారు.

# మిత్రుడికి ఆర్థిక సహాయం అందజేత

బీబీనగర్, జూన్ 25 ప్రభాతవార్త



కలిసి చదువుకుని అనారోగ్యంతో బాధపడుతున్న మిత్రుడికి ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్న సంఘటన కొండ మడుగు గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2000-2001 పదవ తరగతికి చెందిన యర్కల భాస్కర్ ఇటీవల అనారోగ్యంతకు గురై ఆర్థిక ఇబ్బందులకు గురయ్యాడు. ఈ విషయం తెలుసుకున్న తోటి నాటి స్నేహితులు కలిసి రూ.81 వేలను సమకూర్చి ఆదివారం అతడికి అందజేశారు. తోటి విద్యార్థులు స్పందించి ఆర్థిక సహాయం అందించడం పట్ల ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో రామిడి మాధవరెడ్డి, పంజాల నాగరాజు, పరమేష్, వెంకటేశం, కొండల్‌రెడ్డి, గణేష్, అల్లాదుర్గం మహేష్, ఆకారం జ్యోతి, శ్రీలత, పొడిశెట్టి సరిత తదితరులున్నారు.

# ఆలయ పున నిర్మాణానికి విరాళాన్ని అందజేయడం మా అదృష్టం

బీబీనగర్, జూన్ 25 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ లింగ బస్వేశ్వర స్వామి ఆలయ పున నిర్మాణానికి విరాళం అందజేయడం మా అదృష్టంగా భావిస్తున్నట్లు ఏనుగు కిరణ్‌కుమార్ రెడ్డి ఇడ-జ్యోతి దంపతులు తెలిపారు. ఆదివారం ఆలయ నిర్మాణం, పోచమ్మ, మారమ్మ దేవాలయాలల్లో కుటుంబ సభ్యులతో కలిసి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణాల కోసం, ధ్వజస్తంభ నిర్మాణం కోసం రూ.4 లక్షల విలువచేసే మార్బుల్స్‌ను వేయించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఆల్వ మోహన్‌రెడ్డి, మాజీ ఆలయ చైర్మన్లు ఆల్వ వీరారెడ్డి, యరబోతు శ్రీనివాస్‌రావు, వార్డు సభ్యులు కుంభం సుభాష్‌గౌడ్, రాంకొండల్, గండు అంజయ్య, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఆల్వ బలవంతరెడ్డి, రయబోతు నర్సింగరావు, ఆంజనేయులు తదితరులున్నారు

# దళితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకే దళిత బంధు

బీబీనగర్, జూన్ 25 ప్రభాతవార్త



దళితుల అభ్యున్నతికి సిఎం కేసిఆర్ నిరంతరం పాటుపడుతున్నాడని బిఆర్ఎస్‌వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నాగేష్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ దళితుల అభివృద్ధే ధ్యేయంగా సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం రెండో విడత అమలు కోసం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైన దళితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకే సిఎం కేసిఆర్ ఈ పథకాన్ని అమలు చేస్తున్నాడన్నారు. విపక్షాల ఇకనైనా తమ విమర్శలు మానుకుని అభివృద్ధికి సహకరించాలన్నారు. దళితుల అభ్యున్నతికి నిరంతరం పాటుపడుతున్నారని, దళిత సమాజం అందరూ బిఆర్ఎస్‌కు అండగా నిలవాలని కోరారు.

# గీత కార్మికుడికి పరిహారం అందజేత

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 25 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామానికి చెందిన గీత కార్మికుడు సుర్వి నరసింహగౌడ్ గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు తాటిచెట్టుపైనుంచి పడి గాయపడ్డాడు. తాటిచెట్టు ఎక్కలేని స్థితిలో ఉండటంతో ప్రభుత్వం ఎక్సైజ్ శాఖా నుంచి మంజూరు అయిన రూ.5 లక్షల చెక్కును గీత కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్, బిసి వెల్ఫేర్ డైరెక్టర్ కిషోర్, తెలంగాణ సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్, ఎక్సైజ్ ఎస్‌పి నవీన్ కుమార్, సిఐ నాగలత, ఎస్ఐ శంకర్‌ల చేతుల మీదుగా ఆదివారం అందజేశారు. ఈ



కార్యక్రమంలో సుర్వి లింగస్వామి, సిద్దగోని శ్రీనివాస్, రాఘవేందర్, నర్సింహ తదితరులున్నారు.

## 48 సంవత్సరాల తర్వాత అపూర్వ కలయిక.. గురువులకు సన్మానాలు..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

చిన్ననాటి స్మృతులను గుర్తుచేసుకోవడానికి విద్యాభ్యాసం చేసిన రోజుల నాటి స్నేహితులను, విద్యనేర్పిన గురువులను సత్కరించుకోవడానికి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాలు వృద్ధాప్యంలో ఎంతో మానసిక మనోధైర్యాన్ని సూరిపోస్తుందని ముక్కా శివకుమార్, అయిత యుగేందర్‌లు అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో 1975-76 బ్యాంచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం స్థానిక మాంగళ్య ఫంక్షన్ హాల్‌లో కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో శివకుమార్, యుగేందర్‌లు మాట్లాడుతూ ఆనాడు తల్లిద oడ్రుల కష్టార్జితానికి



ప్రభుత్వ పాఠశాలలో గురువులు అంకితభావంతో వారు చేస్తున్న వృత్తిని దైవంగా భావించి వారు అందించిన విజ్ఞానాన్ని నేర్చుకుని పద్ధతులను అలవరుచుకుని అందరు జీవితంలో ఒక్కొక్క రంగంలో స్థిరపడి కొడుకులకు, బిడ్డలకు పెళ్లిళ్ల చేసి విశ్రాంతి తీసుకుంటున్న తరుణంలో 48 సంవత్సరాల గత స్మృతులను నెమరువేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. తరగతి గదిలో ఆనాడు 50మంది విద్యార్థులు ఉన్న ఈరోజు ఎవరు ఎక్కడెక్కడ ఉంటున్నారో... సమాచారం సేకరించ లేకపోయామని వాపో యారు. చదువుకున్న పాఠశాలకు పూర్వ విద్యార్థుల అందరి తరు పున ఎదైనా మంచి కార్యక్రమం చేయలని తీర్మాణం చేసారు. ఈ సందర్భంగా వారికి విద్యనేర్పిన ఆనాటి ఒకరిద్దరు గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ పవన్‌కుమార్, రిటైర్డ్ హెడ్ మాస్టర్ శీలం సారభద్రయ్యస్వామి, ముక్కా వెంకటేశ్వర్లు, మ్యాకమల్ల సుధాకర్‌లతో పాటు పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పాత్రికేయున్ని బెదిరించిన వ్యక్తిపై ఫిర్యాదు

పాలకుర్తి, ప్రభాతవార్త.

పాలకుర్తి మండలం బసంతనగర్‌కు చెందిన ముత్యం అనిల్ గౌడ్‌పై స్థానిక విలేకరులు పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. ముత్యం అనిల్ గౌడ్, అతని సోదరుడు ముత్యం రాము చేసే మట్టి వ్యాపారంపై మండలానికి చెందిన ఆంధ్రజ్యోతి దినపత్రిక విలేఖరి బాలసాని శ్రావణ్ గౌడ్‌ను వార్త ప్రచురించినందుకు చంపుతానని బెదిరించినట్లు బాధితుడు శ్రావణ్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. వివరాల్లోకి వెళ్తే... శనివారం కన్నాల క్రషర్ల వద్ద అక్రమంగా మట్టి తరలిస్తున్నారని రెవెన్యూ అధికారులకు అందిన సమాచారం మేరకు పాలకుర్తి తహశీల్దార్ సునీత, ఆర్ఐ నంద కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని, అక్కడ మట్టి తరలింపులో వినియోగిస్తున్న ఒక ప్రొక్లైన్, ఒక టిప్పర్‌ను సీజ్ చేశారు. ఈ సీజ్‌చేసిన వ్యవహారాన్ని రెవెన్యూ అధికారులు స్థానిక విలేకరులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఆంధ్రజ్యోతిలోనే కాకుండా మిగతా అన్ని పత్రికల్లో కూడా దీనిపై వార్తలు ప్రచురితం అయ్యింది. ఈ విషయం జీర్ణించుకోలేక రాము గౌడ్ సోదరుడు అనిల్ ఆంధ్రజ్యోతి విలేఖరి బాలసాని శ్రావణ్ గౌడ్‌కు ఫోన్ చేసి తమ పేర్లు ఎలా రాస్తారని బెదిరించారు. తాను ఒక రౌడీ షీటర్‌నని, చంపుతానని శ్రావణ్‌ను బెదిరించారు. తమ పేర్లు పెట్టి ఎలా వార్త రాస్తారంటూ శ్రావణ్‌ను నానా దుర్భాషలాడారు. దీంతో బాధితుడు శ్రావణ్ ఆదివారం బసంతనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.



బెదిరింపును ఖండించిన పాలకుర్తి ప్రెస్‌క్లబ్...

మట్టి తరలింపునకు సంబంధించి ఆంధ్రజ్యోతి విలేకరి శ్రావణ్‌ని అనిల్ గౌడ్ బెదిరించడం పట్ల పాలకుర్తి ప్రెస్‌క్లబ్ కార్యవర్గం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కొంకటి రవీందర్, ప్రధాన కార్యదర్శి గొర్రె తిరుపతి శ్రావణ్ గౌడ్‌ను బెదిరించడం పట్ల వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా అనిల్ గౌడ్ బెదిరింపులకు పాల్పడటం పట్ల మీడియా బయపడదని ఈ మేరకు కొంకటి రవీందర్, గొర్రె తిరుపతి అన్నారు. బెదిరింపులకు పాల్పడ్డ అనిల్ గౌడ్‌పై పోలీసులు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ముదిరాజ్‌లకు పాడి కౌశిక్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

చందుర్తి, ప్రభాతవార్త.



ముదిరాజ్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముదిరాలకు క్షమాపణ చెప్పాలని మండల ముదిరాజ్ సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. చందుర్తి మండల కేంద్రంలోని ముదిరాజ్ మండల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ముదిరాజ్ మండల అధ్యక్షులు తుపాకుల రవి మాట్లాడుతూ ఒక పక్క ముఖ్యమంత్రికెసిఆర్ ముదిరాజ్ తల్లి పాలు తాగి పెరిగానని చెప్తూ ముదిరాజ్‌లను కడుపులో పెట్టుకొని చూసుకుంటూ అత్యున్నత పదవులు ముదిరాజ్‌లకు కేటాయిస్తూ ఉంటే ఈ కౌశిక్ రెడ్డి ముదిరాజ్‌లను అవహేళన చేస్తూ అసభ్య పదజాలాలను మాట్లాడుతూ యావత్ ముదిరాజ్ జాతిని అవమానించడం బాధాకరమని అన్నారు. ఖబర్దార్ కౌశిక్ రెడ్డి వెంటనేముదిరాజ్ జాతికి క్షమాపణలు చెప్పాలని, లేదంటే ఊర్లల్లో తిరగనియ్యకుండా చేస్తామని అన్నారు. కార్యక్రమంలోనాయకులు జంగలి సురేష్, శ్రీరాముల శ్రీనివాస్, ప్యాట్ల సతీష్, పిట్టల రాజేశం, పిట్టల దేవయ్య, గామ రాజు, రాజేష్ తదితరులున్నారు.

## సిసి రోడ్డు ప్రారంభం

పాలకుర్తి, ప్రభాతవార్త.

మండలంలోని బామ్లూనాయక్ తండాలో ఎన్టీపీసీ యాజమాన్యం సిఎస్ఆర్ కింద 65లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును ఆదివారం ఎన్టీపీసీ అధికారులు ప్రారంభించారు. సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా బామ్లూనాయక్ తండాను ఎన్టీపీసీ యాజమాన్యం దత్తత తీసుకుంది. అనేక సిఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా గ్రామ అభివృద్ధికి ఎన్టీపీసీ యాజమాన్యం దోహద పడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగానే 65లక్షల రూపాయల వ్యయంతో కొత్తగా సిసి రోడ్డు నిర్మాణాన్ని చేపట్టింది. రోడ్డు పూర్తి కావడంతో ఆదివారం ఎన్టీపీసీ అధికారులు ఇండిపెండెంట్ డైరెక్టర్ విద్యాధర వైశ్యంపాయన్, జితేంద్ర జయంతి లాల్ కన్నా, సంగీత వారియర్, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ సునీల్‌కుమార్ తదితరులు హాజరయ్యారు. సర్పంచ్ రాజు నాయక్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిరుపతి, పాలక వర్గ సభ్యులు శ్యామ్యూల్, రాజు, సమ్మక్క , శారద, జైపాల్ తదితరులతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.




## కార్యకర్త కుటుంబానికి పార్టీ సభ్యత్వ పాలసీ చెక్ అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిఆర్ఎస్‌పార్టీ కార్యకర్తగా సేవలందించి, ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన రామగుండం కార్పొరేషన్ 13వ డివిజన్‌కు చెందిన పబ్బ రాజేందర్ కుటుంబానికి ఎమ్మెల్యే చందర్ ఆదివారం పార్టీ సభ్యత్వ రూ.2లక్షల ఇన్సూరెన్స్ చెక్‌ను మృతుని భార్య పబ్బ మమతకు అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ప్రతీ కార్యకర్తకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. రాబోయే కాలంలో రాజేందర్ కుటుంబానికి ఏ అవసరం వచ్చినా తాను అండగానిలుస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు రాకం వేణు, బొడ్డు రవీందర్ తదితరులున్నారు.

## అన్నపూర్ణకాలనీలో మహాజన్ సంపర్క్ అభియాన్

గోదావరిఖని, ప్రభాతవార్త.

బిజెపి 3వ డివిజన్ 50వ బూత్ అధ్యక్షులు పల్లికొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మల్కాపూర్ మండలం ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీ మహాజన్ సంపర్క్ అభియాన్‌కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి గత 9 సంవత్సరాల్లో ప్రధాని మోడీ నిర్వహించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించి, ఇంటింటికి




స్టిక్కర్లు అంటించి, మిస్డ్ కాల్ ఇప్పించారు. కార్యక్రమంలో రామగుండం నియోజక వర్గ అసెంబ్లీ కన్వీనర్ పిడుగు క్రిష్ణ, నాయకులు పల్లికొండ నర్సింగ్, జుళ్ల విజయ్, మిట్టపల్లి సతీష్ కుమార్, మంథని శ్రీకాంత్, సాగి కిషన్ రావు, ఈదునూరి చిరంజీవి, దబ్బెట కమలాకర్, ఈదునూరి శ్రీకాంత్, కిసరి సాయి తదితరులున్నారు.

## విప్లవ కార్మికోద్యమ నేత డివి క్రిష్ణ ఆశయాలు కొనసాగిద్దాం

గోదావరిఖని, ప్రభాతవార్త.



విప్లవ కార్మికోద్యమ నేత సిపిఐఎంఎల్ ప్రజా పంథా రాష్ట్ర కార్యదర్శి డివి క్రిష్ణ ఆశయాలు కొనసాగిద్దామని పార్టీ రాష్ట్ర నాయకులు నంది రామయ్య పిలుపునిచ్చారు. ఎన్టీపీసీ ఐఎఫ్‌టియు కార్యాలయంలో డివి క్రిష్ణ ప్రథమ వర్ధంతి సభను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిక్రిష్ణ చిత్ర పటానికి నంది రామయ్య పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రథమ వర్ధంతి సభ జరుగుతుందని, అన్ని వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు జూపాక శ్రీనివాస్, తోకల రమేష్, ఆడెపు శంకర్, మార్త రాములు, గొల్లపలి చంద్రయ్య, కోడిపుంజుల లక్ష్మి, తూళ్ల శంకర్, ఇనుగాల రాజేశ్వర్, పి.రాజేందర్, ఎ.సారయ్య, కలువల రాయమల్లు తదితరులున్నారు.

# నిబంధనలు పాటించని హోటళ్లు, ఆహార విక్రయ కేంద్రాలు

**తనిఖీలు చేపట్టిన ఆహార భద్రతా అధికారులు**

**నల్లగొండ జిల్లాలోని 8 మున్సిపాలిటీల్లో ఇదే పరిస్థితి**

**కల్తీ ఆహారం తిని రోగాల బారిన పడుతున్న ప్రజలు**

**రానున్న వర్షాకాలంలో ఇలానే కొనసాగితే వ్యాధులు విజృంభించే అవకాశం**





**ప్రభాతవార్త-నల్లగొండ :** వర్షాకాలం వ్యాధులు విస్తరించే అవకాశం ఉన్న నేపథ్యంలో హోటళ్లు, తినుబండారాల శుభ్రతపై నల్లగొండ జిల్లాలోని 8 మున్సిపాలిటీలు నిర్లక్ష్యం చూపుతున్నాయి. ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టి ఆహారపదార్థాల నాణ్యతను పరిశీలించాల్సిన అధికారులు నామమాత్రపు తనిఖీలు చేపడుతున్నారు. అత్యధిక హోటళ్లలో కల్తీ జరుగుతోంది. శుచి, శు భ్రత పాటించపోవడంతో వినియోగదారుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది.

**8మున్సిపాలిటీల్లో నామమాత్రపు తనిఖీలు..**

నల్లగొండ జిల్లాల్లో మున్సిపాలిటీల్లోని హోటళ్లు, కిరాణ, హోల్‌సేల్ దుకాణాలు, ఫాస్ట్‌ఫుడ్, చికెన్‌సెంటర్లు ఇలా అన్ని కలిసి దాదాపు 8వేల వరకు ఉన్నాయి. ప్రతి రోజు నల్లగొండ జిల్లాలోని 8 మున్సిపాలిటీల పరిధిలో ప్రతిరోజు దాదాపు కోటి రూపాయల వరకు విక్రయాలు జరుగుతున్నాయి. జిల్లా స్థాయిలో ఆహార తనిఖీ అధికారులు, పట్టణాల్లో పారిశుధ్య అధికారులు తనిఖీలు చేసి నిబంధనలు పాటించని వారిపై జరిమానాలు విధించాల్సి ఉంటుంది. కేవలం తమ ఉనికి కోసం జిల్లాలో పారిశుధ్య అధికారులు చికెన్ సెంటర్లు, పలు హోటళ్లను నామమాత్రంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. నల్లగొండ జిల్లాలోని 8మున్సిపాలిటీల్లో పేరొందిన హోటళ్లతో సహ శుభ్రత పాటించడం లేదు. మిగిలిన ఆహార పదార్థాలనే మరునాడు వినియోగిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయి. నాణ్యతలేని చికెన్, మటన్‌ను వినియోగదారులకు అంటగడుతున్నారు. వినియోగదారులు ఫిర్యాదు చేసిన సందర్భాల్లో మాత్రమే పారిశుధ్య అధికారులు తూతూమంత్రంగా తనిఖీలు చేపట్టి హోటల్ యజమానులతో కుమ్మక్కవుతున్నారు. ఇక రోడ్డుపై నిర్వహించే చిరు హోటళ్లలో ఈగలు, దోమలు వాలిన ఆహార పదార్థాలను విక్రయిస్తున్నారు. ఇక రోడ్లపై ఉంటే బజ్జీల బండ్లు, చాట్ బండార్‌లు, ఇడ్లీ బండ్ల దుమ్ముదూళిపడకుండా రక్షణ చర్యలు తీసుకోవడం లేదు. ఈగలు, దోమలు ముసురుతున్నాయి. సరైన మంచినీటి సౌకర్యం కల్పించడం లేదు.



ప్రస్తుతం వర్షాకాలం సీజన్ ప్రారంభమైంది. ఈతరుణంలో ఆహార శుభ్రత, నాణ్యత పాటించకపోతే వ్యాధులు విజృంభించే అవకాశం ఉంది.

**ప్లాస్టిక్ విషయంలో కూడా నియంత్రణ లేదు...**

నల్లగొండ జిల్లాలోని 8 మున్సిపాలిటీల్లో స్వచ్ఛ సర్వేక్షణ్‌లోనూ ప్లాస్టిక్ నిషేధంపై కార్యాచరణ రూపొందించినా కాగితాలకే పరిమితమైంది. గతేడాది కొన్ని తనిఖీలు చేపట్టడంతో ప్లాస్టిక్ అమ్మకాలు తగ్గినా ఈ మధ్య కాలంలో మళ్లీ యథేచ్ఛగా సింగిల్ యూజ్ సంచుల వాడకం పెరిగింది. పారిశుధ్య అధికారులు కేవలం దుకాణాల్లో తనఖీలు నిర్వహించి పెద్ద హోటళ్లను విస్మరిస్తున్నారని ఆరోపణలున్నాయి. చిరువ్యాపారులపై అధికారులు జులుం ప్రదర్శించి బడా వ్యాపారుల విక్రయాలపై చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి.





# దేశానికి గుర్తింపు తెచ్చింది కాంగ్రెస్



**ప్రభాతవార్త, సూర్యాపేట**

ప్రపంచంలో భారతదేశానికి గుర్తింపు తెచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని, సోనియా గాంధీ దయతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని సినీ నటుడు, నిర్మాత బండ్ల గణేష్ అన్నారు. సూర్యాపేటలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రకు ఆదివారం మద్దతు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడారు. పాదయాత్రకు మద్దతు తెలపడం తన అదృష్టమన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో ప్రముఖ పాత్ర వహించిందన్నారు. కర్ణాటక రా ష్ట్రం నుండి కాంగ్రెస్ హుడ్ హుడ్ తుఫాన్ ప్రారంభమైందని, జరగబోయే ఎన్నికల్లో తెలంగాణలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. రానున్న 150 రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. దేశంలో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీస్తున్నాయన్నారు.

# మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి**



**భూధాన్ పోచంపల్లి ప్రభాతవార్త :** రాజకీయాలకు అతీతంగా భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని ఒకటి రెండు మూడో వార్డులలో పర్యటిస్తూ సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలిస్తూ, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వార్డులలో మొత్తం అభివృద్ధి పనులను పూర్తి చేసి భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ ఆదర్శంగా తీర్చిదిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, వైస్ చైర్మన్ బత్తు లింగస్వామి, సింగిల్ విండో చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, కౌన్సిలర్లు దారెడ్డి మంజుల వేణుగోపాల్‌రెడ్డి, కొంగరి కృష్ణ, సురకంటి జ్యోతి, గండు మధు, దేవరాయ కుమార్, కుడికాల అఖిల బలారం, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుదాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు సిత వెంకటేష్, రైతు సమన్వయ సమితి కన్వీనర్ దారెడ్డి మాల్లారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు రావుల లావణ్య శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంటోళ్ళ మహేష్, కుమార్, బిఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి చీలువేరు బాలనర్సింహ, సీత శ్రవణ్‌కుమార్, మాజీ సర్పంచ్ మునుకుంట్ల భానుచంద్రం గౌడ్, కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కొండమడుగు ఎల్లస్వామి, దేవస్థానం చైర్మన్ బండారు బుచ్చిరెడ్డి, మాజీ చైర్మన్ నక్కల రాజిరెడ్డి, బిఆర్‌ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు కొండమడుగు రోషన్, నాయకులు కొండమడుగు ఎల్లయ్య, రుద్ర భిక్షపతి, ఇట్టమోని లక్ష్మయ్య, గుండ్ల రమేష్,కొండమడుగు రామేశ్వర్, బిఆర్‌ఎస్ వార్డు అధ్యక్షుడు గోదాస్ పాండు,పోతగాళ్ల నర్సింహ,మరాఠీ రమేష్,దుబ్బాకపోషయ్య,బిఆర్‌ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పాలేరు వాగులో జోరుగా ఇసుక దందా

**సరిహద్దులు దాటుతున్న ఇసుక**

**చోద్యం చూస్తున్న అధికారులు**



**మోతె, జూన్ 25, ప్రభాతవార్త:** మండలంలోని పాలేరు వాగులో నీటి నిల్వ తగ్గి ఏటిలోని వెనుక ప్రాంతంలో ఇసుక నిల్వలు తెలాయి. వాగు సుమారుగా 8 కిలోమీటర్ల మేర వ్యాపించి ఉంది. దీంతో అక్రమార్కులకు వరంగా మారింది. ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక ర్యాంపులు ఏర్పాటు చేసి అక్కడి నుండి అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు. అడ్డు అదుపు లేకుండా మీటర్ల లోతులో ఇసుకను తవ్వి తరలిస్తే ఏటి పక్కనున్న రైతులకు భూగర్భ జలాలు తగ్గి సాగుకు నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. దీనికి తోడు వాగులో ఇసుక బోర్లు వేసుకున్న రైతులకు మరింత నష్టం జరుగుతుందని ఆందోళన చెందుతున్నారు. మండలంలోని కూడలి, సర్వారం, రంగాపురం తండా, నరసింహాపురం, తుమ్మగూడెం, ఉర్లుగొండ, రావికుంట తండా, తదితర గ్రామాల గుండా రాత్రి పగలు తేడా లేకుండా నిత్యం వందల ట్రాక్టర్లతో అక్రమ రవాణా చేస్తున్నారు. ఇక్కడ తవ్విన ఇసుకను ఖమ్మం కోదాడ, తదితర ప్రాంతాలకు ఒక్కో ట్రాక్టర్లకు 6 వేల నుండి 8 వేల వరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అదికారులు స్పందించడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు: తాసిల్దార్ మోతె**

పాలేరు వాగుపై ఎవరికి అనుమతులు ఇవ్వబడవు. రెవిన్యూ సిబ్బందిని పోలీసులను పంపించి అక్రమ ఇసుక తవ్వకాలను అడ్డుకుంటాం.

